RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక 18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:20 FRIDAY ,MAY 22, 2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :20 శుక్రవారం, మే 22, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

### మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కార్మికులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. కనీస వేతనాలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కీలక విషయాలను వెల్లడించారు. కార్మికుల కనీస వేతనాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం రేవంత్ తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయారని.. అందుకే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించామని అన్నారు. సబ్ కమిటీ నివేదించిన అంశాల పై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తరఫున శుభాకాంక్షలు. కార్మికులను నాలుగు కేటగిరీలుగా చేశాం. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా విభజించాం. వర్క్ జోన్లను మూడు భాగాలుగా విభజించాం. జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్స్, జోన్-2లో మున్సిపాలిటీలు, జోన్-3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని - మిగతా2లో

## దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

### రాజీవ్‌కు నివాళి అర్పించిన సీఎం రేవంత్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

దేశం కోసం ప్రాణాలర్పించిన మహా నాయకుడు రాజీవ్‌గాంధీ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా సచివాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సీఎంతో పాటు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సాంకేతిక విప్లవాన్ని దేశానికి అందించిన గొప్ప దార్శనికుడు అని కొనియాడారు. - మిగతా2లో

## విదేశీ పర్యటన ముగించుకున్న ఢిల్లీకి ప్రధాని మోడీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రధాని నరేంద్ర మోదీ ఐదు దేశాల పర్యటనను ముగించుకుని గురువారం భారత్‌కు చేరుకున్నారు. ఈ పర్యటనల నేపథ్యంలో మోదీ ఆయా దేశాల నేతలకు భారత సంస్కృతి ఉట్టిపడేలా పలు కానుకలు అందజేశారు. ఇటలీ అధ్యక్షుడికి పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాటల సీడీలు కలిగిన మార్బుల్ ఇన్‌లే వర్క్ బాక్స్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి అస్సాంలో ఫేమస్ అయిన ముగా - మిగతా2లో

## ఇరాన్‌తో తలగొక్కున్న అమెరికా



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఇరాన్ పై యుద్ధంతో అమెరికాకు భారీ నష్టం వాటిల్లిందని యుఎస్ కాంగ్రెస్ రీసెర్చ్ సర్వీస్ (సిఆర్ఎస్ ) ఒక నివేదికలో తెలిపింది. ఈ నష్టాల కారణంగా పెంటగాన్ అంచనా వేసిన సైనిక కార్యాచరణ వ్యయం భారీగా పెరిగి 29 బిలియన్ డాలర్లకు అంటే సుమారు రూ.2.4 లక్షల కోట్లు చేరినట్లు తెలిపారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయిల్ - మిగతా2లో

## ఆఫ్రికాలో తీవ్రం అవుతున్న ఎబోలా




తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు తీసుకోవాల్సిన చర్యల పై కేంద్ర ఆరోగ్య కార్యదర్శి అధ్యక్షతన ఉన్నత స్థాయి - మిగతా2లో

## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

### కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి రాక



తెలంగాణ పత్రిక ప్రతినిధి

సరస్వతీ నది అంత్య పుష్కరాలు వైభవంగా ఆరంభమయ్యాయి. గురువారం ఉదయం కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామి, మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ పుష్కరాలను ప్రారంభించారు. వీరంతా తొలుత పుష్కరస్నానం ఆచరించి ప్రారంభంచారు. - మిగతా2లో

## సమస్యలు ప్రస్తావి స్తే వ్యక్తిగత దూషణలా



తెలంగాణ పత్రిక ప్రతినిధి

పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న కొనుగోళ్ల సమస్యలు, మట్టి తరలింపు లాంటి అంశాల పై తాను మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడితే రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా.. పెద్దపల్లి ఎమ్మెల్యేగా పనిచేస్తున్న చింతకుంట విజయరమణారావు విచక్షణ కోల్పోయి మాట్లాడటం ఆయన - మిగతా2లో

## రేవంత్ కు కేటీఆర్ బహిరంగ లేఖ..

### ఎన్నాళ్లీ మొద్ద నిద్ర అని ప్రశ్న



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలో ప్రస్తుతం పంట కొనుగోళ్ల సంక్షోభం నెల కొందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న కష్టాల పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకా ఎంతకాలం మొద్దునిద్ర పోతారని ప్రశ్నిస్తూ ఆయనకు ఒక బహిరంగ లేఖ - మిగతా2లో

## మణుగూరు-రామగుండం రైల్వే లైన్‌కు ఆమోదం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో రవాణా రంగాన్ని సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేలా కేంద్ర ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న కీలకమైన మణుగూరు-రామగుండం కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుకు ప్రధాని - మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

# ఇరాన్‌తో తలగొక్కున్న అమెరికా

-మొదటిపేజీ తరువాయి

యుద్ధ విమానాలు, ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు పూర్తిగా ధ్వంసమవ్వడమో లేదా తీవ్రంగా దెబ్బతినడమో జరిగిందని ఈ నివేదిక పేర్కొంది. వర్గీకరణ, కొనసాగుతున్న పోరాట కార్యకలాపాలు, బాధ్యతను గుర్తించడం వంటి పలు కారణాల వల్ల దెబ్బతిన్న లేదా ధ్వంసమైన విమానాల సంఖ్య సవరణకు లోబడి ఉండవచ్చని సిఆర్ ఎస్ తెలిపింది. ధ్వంసమైన లేదా దెబ్బతిన్న వాయుసేన ఆస్తులలో అత్యధికంగా 24 ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లు, ఒక ఎంక్యూ-4సి ట్రిటాన్ డ్రోన్ ఉన్నాయి. వీటితో పాటు నాలుగు ఎఫ్-15ఇ స్ట్రైక్ ఈగిల్ టైర్ జెట్లు, ఒక అత్యాధునిక ఎఫ్-35ఎ లైట్నింగ్ ఎఎ స్టీల్త్ టైర్ జెట్, ఒక ఎ-10 థండర్‌బోల్ట్ గ్రౌండ్-అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్ కూడా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. శత్రువుల దాడిలో ఏడు కెసి-135 స్ట్రాటోట్యాంకర్ రీఫ్యూయలింగ్ విమానాలు, ఒక ఇ-3 సెంట్రీ అవాక్స్ (ఎడబ్ల్యుఎసిఎస్ ), నిఘా విమానం, రెండు ప్రత్యేక ఆపరేషన్ల విమానాలు, ఒక హెచ్‌హెచ్-60డబ్ల్యూ రెస్క్యూ హెలికాప్టర్ దెబ్బతిన్నట్లు నివేదిక స్పష్టం చేసింది. యుఎస్ కాంగ్రెస్, కమిటీలకు విధానపరమైన, చట్టపరమైన విశ్లేషణను అందించే సిఆర్ ఎస్, రక్షణ శాఖ, యుఎస్ సెంట్రల్ కమాండ్ వార్తా నివేదికలు,ప్రకటనలను పరిశీలించడం ద్వారా ఈ నష్టాలను అంచనా వేసింది. అమెరికా రక్షణ శాఖ ఇప్పటివరకు అధికారికంగా నష్టాల పూర్తి వివరాలను వెల్లడించనప్పటికీ, దెబ్బతిన్న యుద్ధ పరికరాల మరమ్మతులు, పునరుద్ధరణ ఖర్చులు ఊహించిన దానికంటే విపరీతంగా పెరిగాయని పెంటగాన్ తాత్కాలిక కాంప్ట్రోలర్ జూల్స్ డబ్ల్యు హర్ట్స్ ప్రతినిధుల సభలో అంగీకరించిన సంగతి తెలిసిందే.

## విదేశీ పర్యటన ముగించుకున్న ఢిల్లీకి ప్రధాని మోడీ

-మొదటిపేజీ తరువాయి

టర్కోయిస్, మాలకైట్, పగడం వంటి రాళ్లను అలంకరించారు. ఈ లోపల భారత శాస్త్రీయ సంగీతంలోని ప్రముఖులైన పండిట్ భీమ్‌సేన్ జోషి, ఎంఎస్ సుబ్బలక్ష్మి పాడిన పాటల సీడీలు ఉన్నాయి. ఇక, మెలోనీకి.. అస్సాంలో 'గోడలెన్ సిల్క్'గా గుర్తింపుపొందిన ముగా సిల్క్ శాలువాను బహుమతిగా ఇచ్చారు. మణిపుర్‌కు చెందిన శిరుయ్ లిలీ సిల్క్ స్కార్ఫ్‌ను కూడా గిఫ్ట్‌గా ఇచ్చారు. నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌కి చేపల ఆకృతితో ఉన్న మధుబని పెయింటింగ్‌ను బహుమతిగా ప్రధాని మోదీ అందజేశారు. ఈ మధుబని పెయింటింగ్ అత్యంత ప్రాచీనమైనది. ఈ పెయింటింగ్ భౌగోళిక గుర్తింపు పొందింది. జానపద కళను ప్రతిబింబించే ఈ పెయింటింగ్‌లు.. భారత్, నేపాల్‌లోని మిథిలా ప్రాంతంలో ఉంటాయి. పండగలు, వివాహాలు, ఆచార వ్యవహారాలు తదితర శుభకార్యాలకు సూచికగా ఈ పెయింటింగ్స్ వేస్తారు. ఈ మధుబని పెయింటింగ్స్‌కు సంబంధించిన మూలాలు భారతీయ పురాణాలు, జానపద కథల్లో ఉన్నాయి. పువ్వులు, పక్షులు, చెట్లు, చేపల వంటి ఆకృతుల ద్వారా దేవతలు, ప్రకృతితోపాటు రోజువారీ జీవిత దృశ్యాల ఈ పెయింటింగ్స్‌లో కనిపిస్తాయి. నెదర్లాండ్స్ ప్రధానికి ఈ కానుక ఇవ్వడం ద్వారా భారతీయ సంస్కృతి, ముఖ్యంగా మిథిలా కళారూపాన్ని పరిచయం చేసినట్లు అయిందనే చర్చ సాగుతోంది.

## ఆఫ్రికాలో తీవ్రం అవుతున్న ఎబోలా

-మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఆరోగ్య కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశంలో ఎబోలా వైరస్ నివారణకు అవసరమైన ముందు జాగ్రత్తలు, ఆరోగ్య సన్నాహాలు, అత్యవసర స్పందన చర్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం భారతదేశంలో ఎలాంటి ఎబోలా కేసులు నమోదు కాలేదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఆఫ్రికా దేశాల్లో వైరస్ తీవ్రంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడంతో కేంద్రం అప్రమత్త చర్యలు ప్రారంభించింది. దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఓడరేవుల్లో నిఘా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల స్క్రీనింగ్, అనుమానితులను క్వారంటైన్‌లో ఉంచడం, ప్రత్యేక పరీక్షా సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై రాష్ట్రాలకు వివరణాత్మక మార్గదర్శకాలు పంపింది. అదేవిధంగా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సూచించింది. గతంలో అంటువ్యాధుల సమయంలో అమలు చేసిన విధానాలను మళ్లీ కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ప్రస్తుతం ఆఫ్రికా దేశమైన డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఎబోలా తీవ్రస్థాయిలో వ్యాపిస్తోంది.

## ఘనంగా సరస్వతీ పుష్కరాలు ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి తొలిసారి అంత్య పుష్కరాలు నిర్వహిస్తోంది. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని అసౌకర్యం కలగకుండా భారీ టెంట్లు, కూలర్లు సైతం ఏర్పాటు చేశారు. సరస్వతీ ఘాట్‌తోపాటు ప్రధాన ఘాట్ వద్ద స్నానాలు ఆచరించేవారు దుస్తులు మార్చుకొనేందుకు తాత్కాలిక గదులను 300కు పైగా ఏర్పాటు చేశారు. నదిలో లోతులోకి వెళ్లకుండా భద్రతా చర్యల్లో భాగంగా తాళ్లతో హద్దులు ఏర్పాటు చేశారు. జూన్ 1 వరకు ప్రతిరోజు సాయంత్రం హారతి ఉంటుంది. అంత్య పుష్కరాలకు భక్తులు పెద్దసంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఒడిశా, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రాణహిత, గోదావరి నదుల్లో అంతర్వాహిణిగా సరస్వతి నది ప్రవహిస్తున్న ప్రాంతంగా కాళేశ్వరం ప్రసిద్ధి చెందింది. దేశంలో సరస్వతి నది ఉన్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్, రెండోది కాళేశ్వరంలోనే. అక్కడ కుంభమేళా నిర్వహించటం ఆనవాయితీ. కాగా, తెలంగాణలో తొలిసారి అంత్య పుష్కరాలకు సైతం ప్రాధాన్యమిచ్చి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయటం విశేషం.

# కార్మికులకు ప్రభుత్వం శుభవార్త

-మొదటిపేజీ తరువాయి

కనీసవేతనం నిర్ణయించాం అన్నారు. అన్‌స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనాన్ని రూ.12,750 నుంచి రూ.16 వేలకు పెంచాం. సెమీ స్కిల్డ్ కేటగిరీలో రూ.13,152 నుంచి రూ.17 వేలకు.. స్కిల్డ్ కేటగిరీలో రూ.13,772 నుంచి రూ.18,500కు పెంచాం. హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచాం. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో 1.11 కోట్ల మంది కార్మికులకు మేలు జరుగుతుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జూన్ 1, 2026 నుంచి అమలవుతుందని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయం ఇది. గత ప్రభుత్వం తన బాధ్యతను వదిలేసింది. మా ప్రభుత్వం బాధ్యతతో వారి ప్రయోజనం కోసం నిర్ణయం తీసుకుంది. కార్మిక నాయకుడంటే వెంకటస్వామి గుర్తొస్తారు. ఆయన వారసుడిగా మంత్రి వివేక్ వెంకటస్వామి.. కార్మికుల సంక్షేమం కోసం మంచి నిర్ణయం తీసుకున్నారు. యువతకు నేను ఒకటే సూచన చేస్తున్నా. ఐటీ, అమెరికా అనే ఆలోచనను వీడండి. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థం. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలు ఉన్నాయి. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువతను ప్రోత్సహిస్తోంది. ఆ దిశగా యువత దృష్టి సారించాలని సూచించారు. ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తోంది. అందుకే ఎన్నికలు అయిపోగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారు. మా ప్రభుత్వం ప్రతి అంశాన్నీ దీర్ఘకాలిక దృష్టితో చూస్తుంది. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపుపై నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు పక్రియ 80 శాతం పూర్తయింది. ఇంకా 20 శాతం మిగిలి ఉంది. ఆ పక్రియ కూడా త్వరలోనే పూర్తి చేస్తాం. బీఆర్ఎస్ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారు. రైతుల విషయంలో శవ రాజకీయాలు చేయాలని చూస్తున్నారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా?. నిజంగా రైతులపై ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. పోక్సో కేసులో బండి భగీరథ్‌ను పోలీసులే అరెస్ట్ చేశారని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడిని అప్పగించి ఉంటే తమ ఇంట్లోనే అప్పగించి ఉండేవారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్లు బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి.. అంతేకాని దిగజారి ప్రవర్తించొద్దు. కేటీఆర్ బావమరిది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ దొరికినా నోటీసు ఇచ్చి విచారించాం. బండి భగీరథ్ విషయంలోనూ నోటీసులు ఇచ్చి విచారణ చేస్తున్నాం. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారు. కేటీఆర్ ఇంకా కల్వకుంట రాజ్యాంగంలోనే ఉన్నానని అనుకుంటున్నారని అంటూ ఎద్దేవా చేశారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

-మొదటిపేజీ తరువాయి

'కంప్యూటర్, ఐటీ, టెలికామ్‌లను దేశానికి తీసుకువచ్చింది ఆయనే. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు తెచ్చారు. రాహుల్‌గాంధీ కుటుంబం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసింది. తెలంగాణ సమాజం సోనియాగాంధీ కుటుంబానికి ఎంతో రుణపడి ఉంది. సోనియా సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ సాకారమైంది. మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లులో మోదీ సర్కార్ కుయుక్తులు పన్నింది. మహిళా రిజర్వేషన్ల బిల్లుకు డీలిమిటేషన్‌తో లింక్ పెట్టారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి.. మహిళా బిల్లును ఎన్డీఏ ప్రభుత్వం మళ్లీ పార్లమెంట్‌లో పెట్టాలని సీఎం డిమాండ్ చేశారు. దేశంలో సాంకేతికతను తీసుకొచ్చిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. దేశంలో మహిళా రిజర్వేషన్లు తీసుకొచ్చారని తెలిపారు. సరళీకృత విధానాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన గొప్ప దార్శనీకుడు రాజీవ్ అని చెప్పు కొచ్చారు. సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయంతోనే తెలంగాణ కల సాకారమైందని సీఎం అన్నారు. తెలంగాణకు గాంధీ కుటుంబంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. అది కుటుంబ సంబంధం కంటే ఎక్కువని తెలిపారు. తెలంగాణ ఉన్నంత వరకు ప్రజలు గాంధీ కుటుంబాన్ని గుర్తు చేసుకుంటారని అన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు తీసుకురావాలన్నారు. తక్షణమే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటు చేసి లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఇండియా కూటమి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందన్నారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో రాజకీయాలు చేయాలనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎంతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు... రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దానం నాగేందర్, అంజన్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు-రామగుండం రైల్వే లైన్‌కు ఆమోదం

-మొదటిపేజీ తరువాయి

దాదాపు రూ. 5,818.45 కోట్ల భారీ అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టును పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యం పద్ధతిలో చేపట్టనున్నారు. ఈ కొత్త లైన్ అందుబాటులోకి వస్తే తెలంగాణలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు రైల్వే సౌకర్యం దక్కడంతో పాటు, ప్రముఖ పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు పెద్ద ఉపశమనం లభించనుంది. మొత్తం 207.8 కిలోమీటర్ల పొడవున నిర్మించనున్న ఈ సరికొత్త రైల్వే లైన్ మంథని, భూపాలపల్లి, తాడ్వాయి, గోపాలరావుపేటలతో పాటు ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర జరిగే మేడారం మీదుగా వెళ్లనుంది. ప్రస్తుతం మణుగూరు నుండి రామగుండం వెళ్లాలంటే భద్రాచలం రోడ్ (కొత్తగూడెం), కాజీపేట మీదుగా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. కానీ, ఈ కొత్త లైన్ పూర్తయితే మణుగూరు-రామగుండం మధ్య ఏకంగా 90 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. దీనివల్ల ప్రయాణికులకు సమయం, డబ్బు భారీగా ఆదా అవుతాయి. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరతో పాటు, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి వెళ్లే భక్తులకు కనెక్టివిటీ మరింత సులభతరం కానుంది. ఈ ప్రాజెక్ట్ ముఖ్యంగా ములుగు, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని వెనుకబడిన మారుమూల గిరిజన ప్రాంతాలకు ఒక పెద్ద వరంగా మారబోతోంది. దశాబ్దాలుగా రైలు ముఖం చూడని ఎన్నో గ్రామాలకు ఈ లైన్ ద్వారా రైల్వే కనెక్టివిటీ లభిస్తుంది. కేవలం ప్రయాణికులకు మాత్రమే కాకుండా, ఈ ప్రాంతంలో లభించే బొగ్గు, ఖనిజాలు, ఎరువులు , ఇతర పారిశ్రామిక సరుకు రవాణాకు ఈ రైల్వే లైన్ అత్యంత కీలకంగా మారనుంది. దీనివల్ల సింగరేణి బొగ్గు గనుల రవాణా మరింత వేగవంతం కానుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేసేందుకు రైల్వే శాఖ సరికొత్త ప్లాన్ సిద్ధం చేసింది. డీపీఆర్ తయారీ, భూసేకరణ, వివిధ ప్రభుత్వ శాఖల నుండి అనుమతులు తీసుకునే బాధ్యతలను రైల్వే శాఖ చూసుకుంటుంది. అయితే, ప్రాజెక్ట్ నిర్మాణం , నిధుల సమీకరణ పనులను ప్రైవేట్ భాగస్వామ్య సంస్థకు అప్పగిస్తారు. దీనికోసం రైల్వే శాఖ త్వరలోనే టెండర్లను ఆహ్వానించనుంది. ఈ ప్రాజెక్ట్ టైమ్‌లైన్ ప్రకారం.. మొదటి ఏడాదిలో పూర్తిగా భూసేకరణ పక్రియను పూర్తి చేసి, ఆ తర్వాత నాలుగు సంవత్సరాల్లో అంటే మొత్తం ఐదేళ్ల వ్యవధిలో ఈ కొత్త రైల్వే లైన్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలావుంటే కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌ను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించారు. తెలంగాణలో రైల్వేప్రాజెక్టుల పురోగతి, కొత్త ప్రాజెక్టులు, ఎలక్ట్రిఫికేషన్ తదితర ప్రాజెక్టుల పై మాట్లాడారు. ఈ సమావేశంలో తెలంగాణలోని 42 ప్రధాన రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులకు సంబంధించి వివరంగా చర్చించారు.

## రేవంత్ కు కేటీఆర్ బహిరంగ లేఖ.. ఎన్నాళ్లీ మొద్ద నిద్ర అని ప్రశ్న!

-మొదటిపేజీ తరువాయి

అన్నదాతల సమస్యల పై దిద్దుబాటు చర్యలు చేపట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తొమ్మిదిన్నరేళ్ల పాటు బీఆర్ఎస్ హయాంలో కొండంత ధైర్యంతో బతికిన సాగు రంగాన్ని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం కొద్ది నెలల్లోనే కన్నీటి సేద్యంగా మార్చేసిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా పంట అమ్ముకోవడానికి వచ్చిన రైతులు కొనుగోలు కేంద్రాల వద్దే వారాల తరబడి పడిగాపులు కాస్తూ, గుండెపగిలి కుప్పకూలుతున్నా ప్రభుత్వానికి కనీస సోయి లేదని కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి తన కుర్చీని కాపాడుకోవడానికి 70 సార్లు ఢిల్లీ చుట్టూ తిరగడంపై ఉన్న శ్రద్ధలో ఒక్క శాతం కూడా రైతులపై పెట్టడం లేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికే కొనుగోలు కేంద్రాల వద్ద ఎండ తీవ్రతకు, వడదెబ్బకు తోడు ప్రభుత్వం చేస్తున్న ఆలస్యం వల్ల దాదాపు 10 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని లేఖలో పేర్కొన్నారు. వరంగల్ నుంచి ఖమ్మం దాకా ఎక్కడ చూసినా రోజుకు కనీసం ఒక్క లారీ లోడ్ కూడా ఎత్తడం లేదని, అడపాదడపా కొనే చోట కూడా క్వింటాలుకు 10 కిలోల వరకు తరుగు తీస్తూ రైతుల కడుపు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి గన్నీ బ్యాగుల కోసం రైతుల నుంచే రూ. 50 డిపాజిట్ వసూలు చేసే దుస్థితి తేవడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ మూడు నెలల ముందే ప్రణాళికలు వేసి, కరోనా కష్టకాలంలోనూ రైతుల కల్లాల వద్దకే వెళ్లి చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా భరోసా ఇచ్చారని కేటీఆర్ నీపేర్కొన్నారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అకాల వర్షాల నుంచి పంటను కాపాడుకోవడానికి కనీసం టార్పాలిన్లు కూడా సమకూర్చలేకపోతోందని, దీనివల్ల రైతులు కళ్లముందే ధాన్యం కొట్టుకుపోతుంటే నిస్సహాయ స్థితిలో ఉన్నారని మండిపడ్డారు.

## సమస్యలు ప్రస్తావి స్తే వ్యక్తిగత దూషణలా

-మొదటిపేజీ తరువాయి

సంస్కారానికే నిదర్శనమని, వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హితవు పలికారు. గురువారం పెద్దపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. లుచ్చా పని చేసేటోడికి అందరూ లుచ్చలాగే కనిపిస్తారని, దొంగ పని చేసేటోడికి అందరూ దొంగలాగే కనిపిస్తారు..'అంటూ చురకలు అంటించారు. మట్టి వ్యవహారంపై స్పందిస్తూ, తాను చెరువు మట్టిని పొలాల్లో వేయడం అనేది అప్పటి ప్రభుత్వ పథకం 'మిషన్ కాకతీయ'లో భాగం అన్నారు. చెరువులు లోతు కావాలి, మట్టి పొలాల్లో పడాలి, భూసారం పెరగాలి అనే ఆలోచనతో ప్రభుత్వం ఆ పథకం తీసుకువచ్చిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే మైనింగ్, ఇరిగేషన్ శాఖల ద్వారా నియంత్రణ తీసుకువచ్చి రైతులకు మట్టి వినియోగం ప్రోత్సహించిందని గుర్తు చేశారు. ఇసుక అక్రమాల అంశంలో కూడా ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. స్థానిక అవసరాల కోసం ఉచిత ఇసుక విధానం తానే తీసుకొచ్చానని, కానీ ఇప్పుడు అదే పేరుతో అక్రమ రవాణా జరుగుతోందని అన్నారు. పిట్టలఎల్లయ్యపల్లి, నారాయణపూర్, సుగ్లాంపల్లి ప్రాంతాల్లో ఇసుక డంపులు వేసి రాత్రిళ్లు హైదరాబాద్‌కు లారీలు పంపుతున్నారని గుర్తు చేశారు. ఇసుక లారీలను పట్టుకున్న అధికారులను బదిలీ చేసిన ఘటనలను కూడా ఆయన ప్రస్తావించారు. ఎన్నికల్లో తప్పుడు హామీలు, అబద్ధాలతో గెలిచారని ఆరోపిస్తూ, ఇప్పుడు వాటిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. తాను ఎక్కడికి వెళ్లినా ప్రజల నమ్మకంతో ఒంటరిగానే వెళ్తానని, కొందరిలా వంద మందిని వేసుకుని తిరగాల్సిన భయం తనకు లేదు' అని ఎద్దేవా చేశారు.

# సమాచార సాంకేతిక పితామహుడు రాజీవ్ గాంధీ

**-మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోటె శ్రీశైలం**
**-యాచారంలో ఘనంగా రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు**

యాచారం మే 21(తెలంగాణ పత్రిక)



సమాచార సాంకేతిక పితామహుడు రాజీవ్ గాంధీ అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోటె శ్రీశైలం అన్నారు.గురువారం దివంగత మాజీ ప్రధాని,భారత రత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా యాచారం మండల కేంద్రంలో విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మోటె శ్రీశైలం మాట్లాడుతూ 40ఏళ్ల వయస్సులోనే దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఐటీ, టెలికాం రంగంలో దేశాన్ని ముందుకు నడిపిన నేత అని తెలియజేశారు. 21ఏళ్ల వారికి ఓటు హక్కును 18 సంవత్సరాలకే కుదించిన నాయకుడు అని తెలియజేశారు.దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసిన నాయకుడని కొనియాడారు. యువతే దేశ భవిష్యత్ అని నినదించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో చౌదర్ పల్లి గ్రామ సర్పంచ్ కేశమోని రాజు గౌడ్, నల్లవెల్లి గ్రామ సర్పంచ్ కిషన్ నాయక్,నానక్ నగర్ గ్రామ సర్పంచ్ సంగం చైతన్య రాజు, తక్కలపల్లి గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి,గడ్డ మల్లయ్య గూడ సర్పంచ్ అచ్చన మంగ జంగయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మస్కు నరసింహ, గులాం అక్బర్,యూత్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం జయప్రకాష్, మదర్ డెయిరీ డైరెక్టర్ మండలి జంగయ్య, లిక్కి పాండు రంగారెడ్డి, కొమ్ము విష్ణు,ఉప సర్పంచులు మధుకర్ రెడ్డి,శ్రీకాంత్,గ్రామ శాఖ అధ్యక్షులు రాజిరెడ్డి, కానమోని జంగయ్య, రాజేందర్ రెడ్డి,పంది అంజి, నీలం రాములు,మస్కు కుమార్, శ్రీశైలం, కేషమోని బుచ్చయ్య, బుగ్గరాములు, మొతకాని శ్రీకాంత్, బన్నె జంగయ్య, రావుల మహేందర్, పర్వతాలు,బీరప్ప, బేత జంగయ్య,సంగెం మల్లేష్, కలకొండ మల్లేష్, మోటే మహేష్, ఎరుకలి చింటు, కిన్నెర నాగరాజు, సంఘం మధు, పృథ్వీరాజ్, అనిల్, శివశంకర్, అర్జున్, రాకేష్, శివ, ఆడా ల శివ తదితరులు పాల్గొన్నారు.

# యువతపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**-సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యలను ఖండించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**

కొత్తగూడెం, మే 21:(తెలంగాణ పత్రిక)




సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ యువతపై చేసిన వ్యాఖ్యలను దేశ యువత మొత్తం వ్యతిరేకించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు. రుద్రంపూర్‌లో గురువారం డివిజన్ నాయకుడు ఎన్.సంజీవ్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ యువతకు ఆదర్శంగా ఉండి, ఉద్యోగ ఉపాధి అవకాశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన స్థాయిలో ఉన్న ప్రధాన న్యాయమూర్తి యువతను "బొద్దింకలతో" పోల్చడం బాధాకరమని విమర్శించారు. చదువుకున్న యువతలో నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందని, ప్రభుత్వ రంగ సంస్థల్లో వేలాది ఖాళీలు ఉన్నప్పటికీ భర్తీ చేయడం లేదని పేర్కొన్నారు. ఉద్యోగాలు లేక యువత కుటుంబాలను పోషించలేని దుస్థితిలో ఉన్నారని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో యువతకు అండగా నిలవాల్సిన న్యాయవ్యవస్థ వారిని కించపరిచేలా మాట్లాడటం తగదని అభిప్రాయ పడ్డారు. సామాజిక మాధ్యమాలు, ఆర్టీఐ వంటి ప్రజాస్వామ్య సాధనాలను ఉపయోగిస్తున్న యువతను తప్పుగా చిత్రీకరించడం సరికాదన్నారు. యువతను చీడపురుగులతో పోల్చడం మానుకొని, వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఆలోచనలు జరగాలని సూచించారు. ప్రధాన న్యాయమూర్తి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉన్నత పదవుల్లో ఉన్నవారు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు విజయ్ కుమార్, అశోక్, రమేష్, జి.వెంకన్న, కే.సతీష్, కోటి, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధి హామీ పనులు చేయాలి








**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-ఉపాధి హామీ పనులు, ధాన్యం కొనుగోలు కేంద్రంలో పరిశీలన**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 21, తెలంగాణ పత్రిక

ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధి హామీ పనులు చేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఊర చెరువులో జల సంచాయ్ - జన్ భాగిదారి కింద ఉపాధి హామీ పనులు కొనసాగుతుండగా, గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ లక్ష్యం మేరకు కూలీలకు ఉపాధి హామీ కింద ఉపాధి హామీ కల్పించాలని సూచించారు. ప్రతి రోజూ 150 మంది పనికి వచ్చేలా చూడాలని ఆదేశించారు. పని చేసే చోట నీడ సదుపాయం, తాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని సూచించారు. నిరక్షరాస్య కూలీలు ఉల్లాస్ కింద చదువు నేర్చుకోవాలని పేర్కొన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్లో రైతులు సన్న వడ్లు సాగు చేయాలని పిలుపు నిచ్చారు.

**-కొనుగోలు కేంద్రంలో తనిఖీ**

తంగళ్లపల్లి మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు. ఇప్పటి దాకా ధాన్యం ఎంత వచ్చింది? ఎంత కొనుగోలు చేశారు? ఎంత ఏ రైస్ మిల్లుకు తరలించారో ఆరా తీశారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని సూచించారు.పరిశీలనలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీసీఎస్ఓ బుచ్చిబాబు, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సహకార అధికారి రామకృష్ణ, సర్పంచ్ లక్ష్మీరాజం, ఎంపీడీఓ రమేష్, ఇంచార్జి తహసీల్దార్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం తపించిన మంచి మనిషి శాంతి ప్రకాష్ శుక్లా

**-ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనవైజ్ఞాన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు రామరాజు**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 21, తెలంగాణ పత్రిక




స్వాతంత్ర సమరయోధులు , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నాయకులు , సిరిసిల్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్.. అమృత్ లాల్ శుక్లా తనయుడు ప్రముఖ న్యాయవాది , సమాజ సేవకులు , కమ్యూనిస్టు శ్రేయోభిలాషి శాంతి ప్రకాష్ శుక్లా ఈనెల 7 వ. తేదీన అనారోగ్యంతో మరణించారు ఈరోజు వారి దినకర్మ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని కోర్టు ఎదురుగా ఉన్న వారి ఇంటి వద్ద ఆయన సంస్మరణ సభను వారి కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి సంస్మరణ సభకు సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ అధ్యక్షత వహించారు సభ ప్రారంభానికి ముందు శాంతి ప్రకాష్ శుక్ల చిత్రపటానికి శుక్లా కుటుంబ సభ్యులతో పాటుగా సభకు హాజరైన వారందరూ ఘనంగా నివాళులు అర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.సంస్మరణ సభను ఉద్దేశించి జన విజ్ఞాన వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యవస్థాపన అధ్యక్షులు రామరాజు , సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ , సిరిసిల్ల సాహితీ సమితి అధ్యక్షులు జనపాల శంకరయ్య , ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్ , భూపతి నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత , సీనియర్ పాత్రికేయులు మరియు శుక్ల కుటుంబానికి సన్నిహితులైన మచ్చ ఆనంద్ , తడుక విశ్వనాథం , జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు సంపత్ రమేష్, బిఎస్ఎన్ఎల్ శ్రీనివాస్ తో పాటు మరి కొంతమంది వక్తలు మాట్లాడుతూ శాంతి ప్రకాష్ శుక్లా సమాజానికి చేసినటువంటి సేవలను గుర్తు చేస్తూ వారితో ఉన్నటువంటి అనుబంధాన్ని తెలియజేయడం జరిగింది శాంతి ప్రకాష్ శుక్ల ఆశయాలను సాధించే దిశగా ప్రజలందరూ ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. సభలో శాంతి ప్రకాష్ శుక్ల గత 40 సంవత్సరాలుగా పాల్గొనటు వంటి కార్యక్రమాలు , చేసినటువంటి సేవలకు సంబంధించి సేకరించినటువంటి ఫోటోలను, వీడియోలను ఎల్ఈడి స్క్రీన్ ద్వారా అందరి ముందు ప్రదర్శించడం జరిగింది.ఈ కార్యక్రమాలలో సిపిఎం పార్టీ నాయకులు , కార్యకర్తలు పలు సంఘాల నాయకులు , కార్యకర్తలు , శుక్ల కుటుంబ సన్నిహితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కిశోర బాలికలకు ఎనిమియా టెస్ట్



జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) మే 21

మహిళా అభివృద్ధి శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తాటిపల్లి,తారక రామానగర్,నరసింగాపూర్ కాలనీ అంగన్వాడీ కేంద్రాలలో ఏసిడిపిఓ రాజశ్రీ,బస్తీ దవాఖాన డాక్టర్ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో కిషోర్ బాలికలకు ఎత్తు,బరువు నమోదు చేయడంతో పాటు రక్తహీనత నివారణకు సంబంధించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బస్తీ దవాఖానాలో కిషోర బాలికలకు స్టాఫ్ నర్స్ రాజమణి హెచ్ బి టెస్ట్ నిర్వహించి,ఐదు నెలల బాలింత గృహ సందర్శన చేసి అవసరమైన సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ రాజశ్రీ,బస్తి దవఖాన డాక్టర్ సంజీవ్ కుమార్,స్టాఫ్ నర్స్ రాజమణి,అంగన్వాడీ టీచర్స్ వనిత ,వసంత, ఆశ,జయ, మంజుల,కిషోర బాలికలు, తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం అన్ లోడింగ్ కోసం హమాలీల సంఖ్య పెంచాలి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 21, తెలంగాణ పత్రిక



ధాన్యం అన్ లోడింగ్ చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని, హమాలీల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం సేకరణ, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంచడం, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, తదితర అంశాలపై గురువారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, వ్యవసాయ, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ముఖ్యంగా ఇప్పటికే లారీలు, ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు అపరెల్ పార్క్ కు తరలించిన వాహనాలు అన్ లోడ్ చేయడం వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎన్ని వాహనాలు మిల్లుల వద్ద ఉన్నాయో సంబంధిత అధికారులను ఆరా తీశారు. గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. వర్షాలు పడితే కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## నూతన సిఐ ని కలిసిన సర్పంచ్



చందుర్తి, మే 21,తెలంగాణ పత్రిక.

చందుర్తి మండలానికి నూతన సి ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన కట్ల రవీందర్ ను గురువారం కిష్టంపేట సర్పంచ్ మోకనాపెల్లి దేవరాజు పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు . ఈ సందర్భంగా సి ఐ రవీందర్ మాట్లాడుతూ, శాంతి భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ నాయకులు బాణాల లక్ష్మారెడ్డి ,పోతుగంటి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## తడగొండలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 21, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లాబోయినపల్లి మండలంలోని తడగొండ గ్రామంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సువిన్ యాదవ్, తడగొండ సర్పంచ్ ఉయ్యాల సీనన్న, బోయిని ఎల్ఎస్ యాదవ్, నిమ్మ వినోద్ రెడ్డి, జంగం అంజన్న, మండల కార్యదర్శి హల్వాల ధర్మయ్య, మండల సోషల్ మీడియా ప్రతినిధి జాగిరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ, దేశ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. యువతకు రాజీవ్ గాంధీ ఆశయాలు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. చివరిగా "జై కాంగ్రెస్.. జై జై కాంగ్రెస్" నినాదాలతో కార్యక్రమం ముగిసింది.

## గొప్ప మనసును చాటుకున్న చేగుంట మండల్ ఉప సర్పంచ్ల కోరం అధ్యక్షులు మహమ్మద్ రఫీ



మెదక్ జిల్లా చేగుంట మండల్. మే /21 (తెలంగాణ పత్రిక)

గౌరవనీయులు చేగుంట ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ గొప్ప మనసుతో మన పెద్దమ్మ దేవాలయానికి విచ్చేసి దేవాలయానికి రంగుల నిమిత్తం తన వంతుగా రెండు లక్షల పదకొండు వేల రూపాయలు విరాళం ఒప్పుకోవడం జరిగింది. అందులో ఈరోజు 11 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది మిగతా రెండు లక్షలు (2,00,000) పెయింటింగ్ వేసే వాళ్లకు అడ్వాన్స్ ఇస్తానని మాట ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా వారు గొప్ప మనసుతో అమ్మవారి ప్రతిష్టానంతరం ప్రతినెల ధూప దీప నైవేద్యం నిమిత్తం తన వంతుగా ప్రతినెల 5000 రూపాయలు ఇస్తానని మాట ఇవ్వడం జరిగింది. వారికి వడియారం ముదిరాజ్ సంఘం సభ్యుల తరపున ధన్యవాదాలు తెలియజేసినారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సిరిసిల్లలో క్రీడా పోటీలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 21, తెలంగాణ పత్రిక





ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఈ నెల 18-03-2026 నుండి 23-05-2026 వరకు యువజన మరియు క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా "ప్లే అండ్ పార్టిసిపేట్ స్పోర్ట్స్ డే" కార్యక్రమాన్ని ఈరోజు సిరిసిల్ల మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, కరాటే, యోగా, అథ్లెటిక్స్, ఆర్చరీ మరియు కిక్ బాక్సింగ్ క్రీడల్లో మినీ స్టేడియంలో సమ్మర్ క్యాంప్ కోచింగ్‌కు హాజరవుతున్న బాలబాలికలకు పోటీలు నిర్వహించారు. అదేవిధంగా ఖేలో ఇండియా సెంటర్‌లో కబడ్డీ శిక్షణ పొందుతున్న బాలబాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాలబాలికలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్, అడ్వకేట్ కైలాష్ కుమార్, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఏ. రాందాస్ పాల్గొన్నారు. వీరి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది బాలబాలికలు పాల్గొని ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన్నారు.

## రైతులు చనిపోతున్న ప్రభుత్వానికి పట్టింపు లేదా?

-మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ (తెలంగాణ పత్రిక) మే 21



చిన్నశంకరంపేట: రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి విమర్శించారు. గురువారం చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు అప్పులు ఎలా తీర్చాలో తెలియక మనస్థాపానికి గురైన రైతు రాజయ్య ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంమొద్దు నిద్ర పోతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, గవ్వల పల్లి సర్పంచ్ భూపాల సిద్ధిరాములు, ఇమ్మడి నరేష్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ పోచయ్య దయానంద్, నాయకులు పడాల శ్రీనివాస్ ప్రభాకర్ మహేష్ కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని వీవోఏల వినతి




ముధోల్: 21మే(తెలంగాణ పత్రిక)

తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ శ్రీలత, ఎస్సై బిట్ల పెర్సిస్ కు సమ్మె నోటీసును ఐకేపీ వీవోఏ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీవోఏ లకు కనీస వేతనం రూ.25 వేలను నేరుగా ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న తమను ప్రభుత్వం విస్మరిస్తోందని, తక్కువ వేతనాలతో వెట్టిచాకిరీ చేయించుకుంటోందని వీవోఏ లు ఆవేదన వ్యక్తం చేశారు. సెర్ప్ అధికారులుగా గుర్తించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీవోఏల మండల అధ్యక్షులు వినీత్, కార్యదర్శి ముత్తవ్వ, కోశాధికారి బండారి దేవేందర్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

వీణవంక ప్రతినిధి, మే 21( తెలంగాణ పత్రిక)



వీణవంక మండలంలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ,జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రస్తుతం మండలంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా కొనుగోలు ప్రక్రియలో అధికారులు, మిల్లర్లు కలిసి రైతులను "బి-కేటగిరి" పేరుతో ఇబ్బందులకు గురిచేస్తూ అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మొక్కజొన్న రైతులను మార్కెట్లో మొక్కలు ఫుల్ ఉన్నాయి కాబట్టి మార్కెట్కు తీసుకురావద్దని ఇబ్బందికి గురి చేస్తున్న అధికారులు మక్కలు ఎక్కడికక్కడే ఉన్నాయి. కాబట్టి వెంటనే వాటిని ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా చేసుకోవాలని కోరడం జరుగుతుంది అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాలలో తగిన టార్పాలిన్లు లేకపోవడంతో వర్షాలు వస్తే ధాన్యం తడిసి రైతులు ఆందోళన చెందుతారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి కొనసాగితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. వీణవంక ప్రధాన సమస్య ఇసుక లారీలు వల్ల రోడ్లు దుమ్ము దులితో ప్రజలు ఆరోగ్యం ఇబ్బంది ఉంటుంది కాబట్టి వాటిని వారిలో బంద్ చేసే విధంగా చూడాలని అధికారులను కోరడం జరిగింది . మండలంలోని ఇందిరమ్మ ఇండ్లకు సామాన్యుడు ఇల్లు కట్టుకున్న గాని మన మానేరు ఇసుక మనకే బంగారం కన్నా పిరమైపోయినది. కావున తాసిల్దారు దయ తలచి మన మండలంలోని మన గ్రామాలకు అన్నిటికీ ట్రాక్టర్లను కేసులు పెట్టకుండా చూడాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు , ఐటీ కన్వీనర్ వినోద్ జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ దాసరి భాస్కర్ ప్రధాన కార్యదర్శి ఉడుత కుమార్ , కిసాన్ మోర్చా అధ్యక్షులు అప్పని కొమురయ్య, మండలం ఉపాధ్యక్షులు స్వామి మండల కార్యదర్శి ఎల్లా గౌడ్, సీనియర్ నాయకులు దామోదర్, వరికోలు రాజు, భూత్ అధ్యక్షులు దాసారపు అశోక్,దసారపు ఓదెలు, నాగుల శ్రీనివాస్, కంకణాల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మోదీపై రాహుల్ విమర్శలు నిరాశతో చేస్తున్న నీచ రాజకీయం

-భారత సురక్ష సమితి ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 21



ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, ఆర్ఎస్ఎస్‌లపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు తీవ్రంగా ఖండించారు. జగిత్యాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాయ్ బరేలిలో రాహుల్ గాంధీ మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్‌లను ద్రోహులు అనడం తెలివి తక్కువ తనమని విమర్శించారు. అంబేద్కర్‌ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్‌దని, గాంధీ కుటుంబంతో సంబంధం లేకున్నా ఆ పేరు చెప్పుకోకపోతే రాజకీయాల్లో రాణించలేని అసమర్థుడు రాహుల్ అని విమర్శించారు. అంతర్జాతీయ పరిణామాలను గుర్తించకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఆహార ఉత్పత్తుల ధరలు పెరుగుతాయని ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం తగదన్నారు. దేశమే తన కుటుంబంగా పనిచేస్తున్న మోదీకి ఇతరుల సొమ్ములు, ఆస్తులు అక్కర్లేదని చెబుతూ ప్రపంచవ్యాప్తంగా దేశ ప్రతిష్టను ఇనుమడింప చేస్తున్న ప్రధానిపై ఓటమి నిరాశతో నీచ రాజకీయాలు చేయడం సిగ్గుచేటని రాజు పేర్కొన్నారు. యుఎన్ఓకు చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఆహార భద్రత, సుస్థిర వ్యవసాయం, గ్రామీణా భివృద్ధికి మోదీ చేస్తున్న కృషిని గుర్తించి అగ్రికోలా మెడల్ తో సత్కరించిందని, దేశంలో ప్రతిపక్ష నాయకులు దీన్ని గుర్తించకపోవడం శోచనీయమన్నారు. ఈ సమావేశంలో 22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి, అక్కినపల్లి కాశీనాథం, సింగం గంగాధర్, చిట్ల గంగాధర్, వేముల పోచమల్లు, ఎడమల వెంకట్ రెడ్డి, గంద్ర ప్రవీణ్ రావు, బాశెట్టి దుబ్బరాజం, నరేందుల శ్రీనివాస్, కొత్తకొండ బాలన్న, ఆర్ఎస్ఎస్ వీరన్న, రాయికల్ రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆర్ సెటీ శిక్షణా కేంద్రం ప్రారంభం







-శిక్షణ వినియోగించుకొని.. ఆర్థికంగా ఎదగాలి
-ఆర్ సెటీ శిక్షణ కోర్సులతో యువతకు మేలు
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 21, తెలంగాణ పత్రిక

ఉచిత శిక్షణను యువతీ యువకులు వినియోగించుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ, బ్యాంకుల సహకారంతో ఆర్ సెటీ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ శిక్షణా కేంద్రంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు. శిక్షణ ఇచ్చే, ట్రైనింగ్, వసతి గదులను ప్రారంభించి.. పరిశీలించారు. ఈ సందర్భంగా మగ్గం వర్క్ కింద శిక్షణ పొంది పలువురు అభ్యర్థులు సిద్ధం చేసిన వస్త్రాలను పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజూ ఎన్ని గంటలు శిక్షణ పొందుతున్నారో ఆరా తీశారు. మగ్గం వర్క్ తర్ఫీదు పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో ఉమ్మడి జిల్లా కేంద్రంలోనే ఆర్ సెటీ కేంద్రాలు ఉండేవని, ఇప్పుడు మన జిల్లాలో కూడా అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. జిల్లాలోని యువతీ యువకులు ఇక్కడ అందించే ఉచిత వసతి, భోజనం, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. శిక్షణలో భాగంగా అందించే ప్రతి మెలకువను ఎంతో శ్రద్ధ, ఆసక్తితో నేర్చుకొని.. స్వయం ఉపాధిలో ఆ అంశాలు వినియోగించాలని సూచించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ.. ఆర్థిక స్వాతంత్రం సాధించాలని ఆకాంక్షించారు. మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. మార్కెట్, పరిశ్రమల అవసరాలు, అభ్యర్థుల డిమాండ్ కు అనుగుణంగా నూతన కోర్సులు ప్రారంభించాలని, ఏడాది అంతా శిక్షణ అందించాలని నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, యూబీఐ డీజీఎం నటరాజ్, ఏజీఎం శ్రీనివాసరావు, ఎల్ డీ ఎం మల్లికార్జున రావు, శిక్షణ కేంద్రం బాధ్యులు, బ్యాంక్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడితో అధిక లాభాలు పొందండి

-మండల వ్యవసాయ అధికారి సిహెచ్ గణేష్..

వీణవంక ప్రతినిధి,మే 21( తెలంగాణ పత్రిక).



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో రైతులకు మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు వ్యవసాయ శాఖ వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని గురువారం వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామంలో గల రైతు వేదిక నందు నిర్వహించడం జరిగింది. ఏప్రిల్ 27 నుండి మే 23 వరకు కొనసాగే ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా వ్యవసాయ విజ్ఞానాన్ని నేరుగా క్షేత్రస్థాయిలోకి తీసుకు వెళ్లడం జరుగుతుంది. వ్యవసాయ పరిశోధన స్థానం ,ప్రధాన శాస్త్రవేత్త అధిపతి డా. బి .రామ్ ప్రసాద్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంతో పాటు కొన్ని అంశాలైన తక్కువ యూరియా వాడండి. సాగు ఖర్చుని తగ్గించండి, అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి అని తెలిపారు. తదుపరి శాస్త్రవేత్త డా. జి . ఉషారాణి మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలు, సాగు నీటిని ఆదా చేయండి భావి తరాలకు అందించండి, పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అనే విషయాలు రైతులకు తెలిపారు. నెల రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ గణేష్ సూచించారు. అలాగే రైతుల యొక్క ముఖ్యమైన ఇబ్బందులకు సమాదానాలు తెలిపేరు . తదుపరి ఇఫ్కో సిబ్బంది ఐలయ్య వారి ఉత్పత్తుల గురించి వివరించారు. రైతుల ఇబ్బందులు తెలుసుకుని ప్రభుత్వానికి తెలియ చేస్తాం అని సూచించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అచ్యుత్ సుమారు 62 మంది రైతులు పాల్గొని విజయవంతం చేశారు.

# తిప్పాపురం రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

-పట్టణ అధ్యక్షుల తుమ్ మధు ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకల కార్యక్రమం
-ఐటీ విప్లవం, 18 ఏళ్లకే ఓటు హక్కు రాజీవ్ గాంధీ దూరదృష్టికి నిదర్శనం: తుమ్ మధు, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 21, తెలంగాణ పత్రిక

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. వేములవాడ పట్టణ అధ్యక్షులు తుమ్ మధు ఆధ్వర్యంలో తిప్పాపురం రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తుమ్ మధు మాట్లాడుతూ.. దేశ సాంకేతిక, సామాజిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రగతి కోసం ఆయన చేసిన త్యాగాలు వృథా పోనివ్వబోమని స్పష్టం చేశారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. భారతదేశాన్ని ఆధునిక ప్రపంచం వైపు నడిపించడంలో రాజీవ్ గాంధీ పోషించిన పాత్ర చారిత్రాత్మకమైనదన్నారు. భారతదేశంలో నేడు మనం చూస్తున్న సమాచార సాంకేతిక (IT) రంగ వృద్ధికి, టెలికాం విప్లవానికి రాజీవ్ గాంధీ అప్పట్లోనే పునాది వేశారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందనే నమ్మకంతో ఓటు హక్కు వయస్సును 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించి దేశ రాజకీయాల్లో యువతకు పెద్దపీట వేశారు. అధికార వికేంద్రీకరణ ద్వారా గ్రామీణ ప్రాంతాలు స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి ఆయన ఎనలేని కృషి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత వసతితో కూడిన విద్యను అందించడం కోసం దేశవ్యాప్తంగా జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేసిన ఘనత ఆయనదేనని నాయకులు కొనియాడారు. దేశంలో అంతర్గత భద్రత, శాంతిని పెంపొందించడానికి అస్సాం, మిజోరాం, పంజాబ్ ప్రాంతాలలో చారిత్రాత్మక శాంతి ఒప్పందాలను కుదుర్చుకున్నారని



గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్, కౌన్సిలర్లు ఏల శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకట స్వామి, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, పీర్ మొహమ్మద్, దుర్గం పరశురాం, కట్కూరి శ్రీనివాస్, ఇన్నారెడ్డి, ముప్పిడి శ్రీధర్, అక్కనపల్లి నరేష్, నాగుల విష్ణు, దండుగుల తిరుపతి, నాగుల మహేష్, నాగుల రవీందర్, అంబాటి చందు, దాడి మల్లేశం, కూర దేవయ్య, దేవేంద్ర, పల్లెపు రాజేందర్, పాల్గొని రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించారు.

# పాఠశాలలో విద్యార్థుల ఆదరు శాతం నమోదు కు సమీక్ష సమావేశం





ఓదెల 21 తెలంగాణ పత్రిక

ఓదెల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఆదరు శాతం పెంచేందుకు గ్రామ సర్పంచ్ కనక రెడ్డి సతీష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ గ్రామపంచాయతీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, అమ్మ కమిటీ సభ్యులు కలిసి ఓదెల గ్రామంలోని ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలో 6 నుండి 14 సంవత్సరాల విద్యార్థులను నమోదు చేయించాలని మరియు ప్రభుత్వం ద్వారా విద్యార్థులకు అందే అన్ని రకాల సదుపాయాలను గురించి పిల్లల తల్లిదం డ్రులకు తెలియజేయాలని అందరూ తప్పనిసరిగా బడిబాట కార్యక్రమంలో పాల్గొని ఎక్కువ సంఖ్యలో విద్యార్థులను నమోదు చేయించాలని ప్రాథమిక పాఠశాలలో ఐదు సంవత్సరాలు పూర్తయిన పిల్లలను ప్రాథమిక పాఠశాలలో నమోదు చేయించాలని తెలిపారు.

-సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ

అంగన్వాడి కార్యకర్తలు అమ్మ కమిటీ సభ్యులు పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు అమ్మ కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా 11 కేవీ విద్యుత్ తీగలు







-పలు మార్లు తెగి పడి గేదెలు,లేగ దూడలు మృతి.
-రెండు దశాబ్దాలు మారిన మార్చనీ స్తంభాలు,కరెంటు తీగలు..
-పట్టించుకొని అధికారులు,గ్రామస్తుల ఆగ్రహం.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 21:

దశాబ్దాలు మారిన ఇంకా పాత కరెంటు తీగలే,ప్రభుత్వాలు మారిన ఇంకా పాత కరెంటు స్తంభాలే ఇప్పటికే 11 కేవీ తీగలు తెగి పడి రెండు గేదెలు,రెండు లేగ దూడలు మృతి,జనాలు ,పిల్లలు,పశువులు తిరిగే ప్రధాన రహదారి తూతూ మంత్రంగా తాత్కాలిక పనులు వచ్చేది వనకాలం,గాలి దుమారంతో ఎప్పుడూ ఏ మూలాన ఏ వైరు తెగి పడుతుంది అని బయాందోళంలో గ్రామస్థులు. పాత కరెంటు తీగలు తెగి పడడం, కిందికి వేలాడడం గ్రామాల్లో ఉన్న సమస్య తెలిసిన సమస్యను తక్షణమే పరిష్కరించి విద్యుత్ ప్రమాదం నుండి కాపాడాలంటున్న గ్రామస్థులు. వివరాల్లోకి వెళ్తే ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామ ప్రధాన రహదారి శ్రీరామ్ నరేష్ ఇంటి వద్ద నుండి ఉన్న ప్రధాన విద్యుత్ 11కేవీ లైన్ తీగలు గత సంవత్సరం తెగి పడి రోడ్డు మీద నుండి వెళ్తున్న పాడి గేదె మీద పడి అక్కడికక్కడే మృతి చెందింది.గత నెలలో నూతక్కి రామ్మోహన్ రావు కి చెందిన రెండు గేదె లేగ దూడల మీద 11కేవీ తీగలు తెగి పడి క్షణాల్లో మృతి చెందాయి,మరల గురువారం రోజున అదే ప్రాంతంలో రెండు తీగలు తెగి పడి సుమారు 3గంటల తర్వాత సమస్యను పరిష్కరించారు. నిట్ట మధ్యానం ఆ సమయంలో అక్కడ ఎవరు లేరు కాబట్టి పెద్ద ప్రమాదం తప్పిందని,ఈ ప్రాంతంలో చిన్న పిల్లలు, పెద్దలు పశువులు తిరుగుతుంటాయని పాలు మార్లు కొత్త 11కేవీ విద్యుత్ తీగలు,ఎత్తైన కొత్త కరెంటు స్తంభాలు ఏర్పాటు చెయ్యాలని సంబంధిత అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని రానున్న వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల నుండి కాపాడాలని, గ్రామాల్లో కొత్త విద్యుత్ లైన్లు,ఎత్తైన కొత్త విద్యుత్ స్తంభాలు పెట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి :జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 21:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం 22వ తేదీ లీల గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## ధాన్యం తరలించాలని రైతుల రాస్తారోకో



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) మే 21

చిన్నశంకరంపేట మండలం అంబాజీపేట మెదక్ చేగుంట రహదారిపై రైతులు మండుటెండలో గురువారం ధాన్యం తరలించాలని రైతులు ఆంబోజిపేట కొనుగోలు కేంద్రం వద్ద రస్తారోకో నిర్వహించారు. కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం తరలించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని వారిపై మండిపడ్డారు. వారం రోజులుగా ఒక్క లారీ కూడా లేకపోవడంతో ధాన్యం కుప్పల వద్దే పడిగావులు కాయవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి లారీలను సమకూర్చి ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు రాస్తారోకో విరమించమని మొండికేసి కూర్చున్నారు. దీంతో ఇరువైపులా వాహనాలు ఆగిపోవడంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి వచ్చి రైతులను సముదాయించారు. అధికారులతో ఫోన్లో మాట్లాడారు. అయినప్పటికీ రైతులు ఎమ్మెల్యే రోహిత్ వచ్చేంత వరకు రాస్తారోకో రోడ్డుపై దర్నా చేస్తామని కూర్చున్నారు రైతులు మాట్లాడుతూ, ఇప్పటివరకు కేవలం రెండు లారీలు మాత్రమే ధాన్యాన్ని లోడ్ చేసుకుని వెళ్లాయని, కొనుగోలు కేంద్రంలో చాలామంది రైతులకు చెందిన దాన్యం కుప్పలు కుప్పలుగా రాశిలతో నిండిపోయిందని అధికారులపై మండిపడ్డారు. ఇప్పటికైనా లారీలు పంపి ధాన్యాన్ని లోడింగ్ చేసుకొని రైస్ బిల్లులకు తరలించాలని అధికారులను రైతులు కోరారు.

## యూరియా వాడకాన్ని తగ్గించాలి

ముధోల్:21మే(తెలంగాణ పత్రిక)



రైతులు పంటపొలాల్లో యూరియా ఎరువుల వాడకాన్ని తగ్గించాలని ముధోల్ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు ఏ. దినేష్, రాహుల్ విశ్వకర్మ సూచించారు. గురువారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్మల్ జిల్లా లోని ముక్తాపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ యూరియా పంట పొలాల్లో తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలపై తెలియజేశారు. రైతులు సేంద్రియ ఎరువులు, సమతుల్య పోషకాలపై దృష్టి సారించాలని అన్నారు. పంటలు మార్కెట్ ద్వారా అధిక దిగుబడును సాధించవచ్చు అని పేర్కొన్నారు. వచ్చే వానకాలంలో పండించే పంటల పైన రైతులకు సలహాలు, సూచనలను అందజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారి రజని, రైతులు పాల్గొన్నారు.

### వీణవంక లో 108 వాహనాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు


వీణవంక ప్రతినిధి, మే 21( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల108 వాహనాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ భూమా నాగేందర్,కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ సయ్యద్ ఇమ్రాన్ మరియు జీవీకే ఈ ఎం ఆర్ ఐ హైదరాబాద్ హెడ్ ఆఫీస్ క్వాలిటీ ఆడిటర్ ఏ.కిషోర్ లు ఆకస్మిక తనిఖీ చేసి అంబులెన్స్ యందు మందుల యొక్కల భృతను పరికరాల పనితీరును, అంబులెన్స్ సేవల యొక్క రికార్డులను పరిశీలించి, సిబ్బంది ఈఎంటిలు ఐలవేణి కుమారస్వామి, బక్కతట్ల ఐలయ్య పైలెట్ లు చిలుముల దేవయ్య, సులుగూరి శ్రీధర్ ల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసినారు. ముఖ్యంగా ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున వడదెబ్బ కేసులు అధికంగా వచ్చే అవకాశం ఉందని అంబులెన్సులో వడదెబ్బ కేసులను తరలించే సమయంలో బాధితులకు అందించాల్సిన ప్రీ హాస్పిటల్ కేర్ గురించి సిబ్బందికి ప్రత్యేక మెలుకువలు తెలియజేసినారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులలో నైనా 24/7 108 కి కాల్ చేసి పూర్తి ఉచితంగా అంబులెన్స్ యొక్క సేవలు వినియోగించుకోవాలని తెలియజేశారు.

## ఘనంగా మాజీ ప్రధానమంత్రి వర్ధంతి వేడుకలు

ముధోల్:21మే(తెలంగాణ పత్రిక)



భారత రత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మండల కేంద్రమైన ముధోల్ లో ఘనంగా జరుపుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల బలోపేతానికి రాజీవ్ గాంధీ కీలకంగా పనిచేశారన్నారు. యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత కూడా రాజీవ్ గాంధీకే దక్కుతుందని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులు గా పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు మమ్మాయి రమేష్, కిషన్ పటేల్, పతంగి కిషన్,ప్రేమ్ నాథ్ రెడ్డి, రోళ్ళ బాలాజీ,గోవింద్ పటేల్, బాలాజీ, పోతాజీ,దిగంబర్ ,సుభాష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



తానూర్,:21మే(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలో భారత రత్న, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హున్గుందే పుండ్లిక్ నాయకత్వంలో పార్టీ కార్యకర్తలు కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, సాంకేతిక రంగ ప్రోత్సాహం, యువత సాధికారత కోసం ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని, ప్రజాసేవే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండలం లోని కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌కు దరఖాస్తుల ఆహ్వానం : జిల్లా సంక్షేమాధికారి ఇ.పి. ప్రేమలత

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 21:



ప్రతిభావంతులైన 5-18 సంవత్సరాలలోపు బాల బాలికల నుండి ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కోసం 2026 జులై 31వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ములుగు జిల్లా సంక్షేమాధికారి ఇ.పి. ప్రేమలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ, ధైర్య సాహసాలు, నూతన ఆవిష్కరణలు, సామాజిక సేవ, పర్యావరణం, క్రీడలు, కళలు & సంస్కృతి, శాస్త్ర & సాంకేతిక రంగాల్లో అసమాన ప్రతిభ కనబరిచిన బాలలు ఈ అవార్డులకు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తులను పిల్లలు స్వయంగా గానీ, వారి తల్లిదండ్రులు, సంబంధీకులు, పౌరులు గానీ సమర్పించవచ్చని తెలిపారు. అలాగే పిల్లల హక్కులు, సంరక్షణ కోసం కృషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు కూడా అర్హులైన పిల్లల తరఫున దరఖాస్తు చేయవచ్చని సూచించారు. దరఖాస్తులు కేవలం ఆన్‌లైన్ విధానంలో మాత్రమే స్వీకరిస్తారని, అర్హులైన వారు https://awards.gov.in వెబ్‌సైట్‌లో 2026 జులై 31లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం బాల రక్ష భవన్ (BRB), ములుగును సంప్రదించవచ్చని లేదా 8639601782, 9440615158 ఫోన్ నంబర్లకు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

## సిపిఎస్ రిటైర్డ్ ఉద్యోగులకు ఈ హెచ్ ఎస్ అమలు చేయాలి

-మెదక్ జిల్లా కార్యదర్శి మంగ నర్సింలు

పాపన్నపేట, మే 21:(తెలంగాణ పత్రిక)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న నూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీం లో సిపిఎస్ రిటైర్డ్ ఉద్యోగులను మినహాయించడం హేయమైన చర్య అని తపస్ మెదక్ జిల్లా కార్యదర్శి మంగ నర్సింలు పేర్కొన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు పెన్షనర్ల కోసం ప్రతిపాదించిన నూతన ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలులో సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) రిటైర్డ్ ఉద్యోగుల పట్ల అవలంబిస్తున్న వివక్షను వ్యతిరేకించారు. ఉద్యోగంలో ఉన్నంత కాలం మూల వేతనం నుండి 1.5 శాతం నిధులను కట్ చేసుకుని క్యాష్‌లెస్ వైద్యం అందించి, రిటైర్ అయిన మరుక్షణమే హెల్త్ కార్డులు చెల్లవనడం ఏ రకమైన న్యాయం? అని ఆయన ప్రశ్నించారు. ఎవరికైనా వృద్ధాప్యంలోనే వైద్యం అత్యంత అవసరమన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, సీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగులందరికీ నూతన హెల్త్ స్కీం కింద పూర్తి స్థాయి క్యాష్‌లెస్ వైద్యం అందేలా జీవోలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు.

# ఆదివాసి హక్కుల కై ఉద్యమిద్దాం. గోండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్

వాజేడు తెలంగాణ పత్రిక మే 21



మే24 న్యాయకళాశాల సాధన సదస్సు విజయవంతం చేయాలని యువతకు పిలుపు. ఆదివాసి హక్కులు ఉద్యమస్ఫూర్తితోనే సాధన జరుగుతుందని గోండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ అన్నారు. వాజేడు మండల కేంద్రంలో 24వ తేదీన జరగబోయే న్యాయ కళాశాల సాధన సదస్సులో భాగంగా,కోసం జన సమీకరణ కోసం, గణపురం, మొట్లగూడెం, చీకుపల్లి గొల్లగూడెం, తదితర ఆదివాసీ గ్రామాలను సందర్శించి, ఇప్పగూడెం గ్రామంలో ఆదివాసీ యువతతో సమావేశం, ఏర్పాటు చేసి,ఆ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్, మాట్లాడుతూ. ఏజెన్సీ ప్రాంత చట్టాలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని, దీనికి రాష్ట్ర ప్రభుత్వాలు కారణమని, ఏజెన్సీ ప్రాంత చట్టాలు అయినా 1/70 చట్టాన్ని అధికారులు సైతం తూట్లు పొడుస్తూ, ఏజెన్సీ ప్రాంత ఆదివాసి ప్రజలను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంత చట్టాలు పూర్తిస్థాయిలో అమలు కావాలంటే ప్రతి ఆదివాసి యువతి యువకులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, ఇవన్నీ జరగాలంటే భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు జరగాలని,ఇది కేవలం ఆదివాసి యువత ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటే ఈ సమస్యను అవరోధించ వచ్చాను ఆయన తెలిపారు. వాజేడు మండలం కేంద్రంగా రైతు వేదికలో మే 24న జరగబోయే న్యాయ కళాశాల సాధన సదస్సుని ఆదివాసి సమాజం అత్యధిక సంఖ్యలో రావాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పద్దం సుధాకర్, కారం రాజబాబు ఇప్పగూడెం యువత పాల్గొన్నారు.

# రీల్స్‌తో ములుగు పర్యాటక అందాలను విశ్వవ్యాప్తం చేయాలి

-లోకల్ టు గ్లోబల్‌గా ములుగు జిల్లా ఘన కీర్తిని ప్రపంచానికి తెలియజేయాలి

-జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 21:



ఇన్‌ఫ్లుయెన్సర్లు రీల్స్‌తో ములుగు జిల్లా పర్యాటక అందాలను విశ్వవ్యాప్తం చేయాలని, లోకల్ టు గ్లోబల్‌గా ములుగు జిల్లా ఘన కీర్తిని ప్రపంచానికి పరిచయం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పిలుపునిచ్చారు.గురువారం ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు గారు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో 'ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్'పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ములుగు జిల్లా టూరిజంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు నిర్వహిస్తున్న ఈ కాంపిటీషన్‌పై ఇన్‌ఫ్లుయెన్సర్లు, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా హ్యాండ్లర్లతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి చర్చించారు. రీల్స్ కాంపిటీషన్ విధివిధానాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, బహుమతుల వివరాలు తదితర అంశాలను వారికి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పర్యాటక వారోత్సవాలలో భాగంగా మొదటిసారిగా వినూత్న పద్ధతిలో ములుగు జిల్లాలోని అనేక పర్యాటక ప్రాంతాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా 'ఇన్‌ఫ్లుయెన్సర్ రీల్స్ కాంపిటీషన్' నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతాలపై 4ఖ వీడియో క్వాలిటీతో రీల్స్ సమర్పించాల్సి ఉంటుందని, ఆసక్తి కలవారు తమ వీడియోలను మే 21వ తేదీ నుంచి మే 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సమర్పించవచ్చని, ఆన్‌లైన్ విధానంలో డీపీఆర్‌ఓ రఫీక్ 99483 92976, ఏపీఆర్‌ఓ వేణు 9494970535 నంబర్లకు వాట్సాప్ ద్వారా పంపించవచ్చని పేర్కొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి జూన్ 2వ తేదీన ప్రథమ బహుమతి రూ.21,000, ద్వితీయ బహుమతి రూ.15,000, తృతీయ బహుమతి రూ.10,000 అందించబడుతుందన్నారు. ములుగు జిల్లాలో ఆధ్యాత్మిక దేవాలయాలు, ప్రకృతి పర్యాటక కేంద్రాలు, జలపాతాలు, అభయారణ్య అందాలు, గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు కలగలిసి అనేక పర్యాటక ప్రాంతాలు ప్రకృతి వైవిధ్యభరితంగా నెలవై ఉన్నాయని పేర్కొన్నారు. జూన్ మాసం నుంచి పర్యాటక ప్రాంతాలకు ఎక్కువ సంఖ్యలో పర్యాటకులు వచ్చే అవకాశం ఉంటుందని, వారందరికీ ములుగు జిల్లా సాదర ఆహ్వానం పలుకుతుందన్నారు. రీల్స్ కాంపిటీషన్ ద్వారా ములుగు జిల్లా పర్యాటక ప్రాంతాలకు మంచి బ్రాండింగ్ వచ్చే విధంగా పూర్తి వివరాలతో, పర్యాటకులను ఆకట్టుకునే విధంగా రీల్స్‌ను రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎం.డి. రఫీక్, ఈడీఎం దేవేందర్, మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా హ్యాండ్లర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం, మొక్కజొన్న సమస్యలపై భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జగిత్యాల ఎమ్మార్వో కు వినతి పత్రం

తెలంగాణ పత్రిక. 21 మే జగిత్యాల



రాష్ట్రంలో ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం మౌలిక వసతుల లేమి. తరుగు. తేమ. పేరుతో జరుగుతున్న దోపిడిని అరికట్టి యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు కొక్కు గంగాధర్ గారి ఆధ్వర్యంలో స్థానిక జగిత్యాల. ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ .. ఆరుగాలం చెమటోడ్చి. కంటికి రెప్పలా కాపాడుకుంటున్న పంట పండించిన రైతన్న పరిస్థితి రోజురోజుకి దయనీయంగా మారుతుంది అని తమ పండించిన పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల చుట్టూ వారాలు తరబడి తిరుగుతూ రైతులు నరకయాతన అనుభవిస్తున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం మరియు ముందస్తు ప్రణాళిక లోపం కారణంగా అన్నదాతలు రోడ్డుపై కూర్చునే పరిస్థితి నెలకొందని వారు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే కాంటాలు గన్ని బ్యాగులు, హమాలీలు లారీలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చి ప్రతి గింజను వెంటనే కొనుగోలు చేయాలని. తరుగు. తేమ. మరియు తాలు .పేరుతో రైతులను ఇబ్బంది పెట్టే దళారులపై కొనుగోలులో అవకతవకలకు పాల్పడుతున్న అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టపరమైన. చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం వచ్చిన నెల రోజులు గడుస్తున్నా తినకపోవడం దురదృష్టకరమని. ఇకనైనా కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో. పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్. బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు. పట్టణ ఉపాధ్యక్షులు ఇట్యాల రాము. గాదాసు రాజేందర్. ఠాగూర్ పవన్ సింగ్. కొప్పు భాస్కర్. కార్యదర్శి మేడిపల్లి పుష్ప రెడ్డి. మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పిండేరు భానుప్రియ. మధురిమ. బిజెపి నాయకులు. నారపాక అశోక్. కాసారాపు శ్రీనివాస్. మాజీ ఎంపిటిసి పూదరి శ్రీనివాస్ . దామోదర్. గోస్కుల గంగాధర్ తరాల మహేష్. సంఘ తిరుపతి. చేని శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు

# విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన హోమ్ గార్డ్ కుటుంబానికి రూ.30 లక్షల ఇన్సూరెన్స్ చెక్ అందజేత

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 21, తెలంగాణ పత్రిక



జిల్లా పోలీస్ కార్యాలయంలోని డీసీఆర్‌బీలో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన హోమ్ గార్డ్ దేవయ్య కుటుంబానికి యాక్సిస్ బ్యాంక్ ద్వారా మంజూరైన రూ.30 లక్షల ఇన్సూరెన్స్ చెక్‌ను గురువారం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే చేతుల మీదుగా అందజేశారు.దేవయ్యకు యాక్సిస్ బ్యాంక్‌లో సాలరీ అకౌంట్ ఉండటంతో యాక్సిడెంటల్ డెత్ ఇన్సూరెన్స్ కింద ఈ మొత్తాన్ని మంజూరు చేసినట్లు బ్యాంక్ యాజమాన్యం తెలిపింది.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన హోమ్ గార్డ్ దేవయ్య మరణం పోలీస్ శాఖకు తీరని లోటని అన్నారు. దేవయ్య కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోలీస్ సిబ్బంది, హోమ్ గార్డులు విధులు నిర్వర్తించే సమయంలో భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, ఆర్ఐ రమేష్, యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం, దేవయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పుట్టిన మానేరు పసిడి బంగారం పట్టణాలకు పరుగు




**-ఇందిరమ్మ ఇండ్లకు పల్లెల్లో మానేరు ఇసుకకు నో పర్మిషన్..**
**-ఇండ్ల నిర్మాణానికి ఇసుకకు నో పర్మిషన్..**
**-ఆన్లైన్ కాదు.. ఆఫ్లైన్ రాదు.. పల్లె వాసుల పరిస్థితులు ఏంటి**

వీణవంక ప్రతినిధి, మే 21( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని మానేరు తీరాలలో ప్రభుత్వం పట్టణాలకు ఆన్లైన్ ద్వారా లారీలలో మానేరు ఇసుకను తరలిస్తుందని, కానీ, మండల వాసుల కోసం ఆన్లైన్లో ట్రాక్టర్లలో ఇసుక సేవలు అందించడం లేదని తీవ్రంగా మండిపడుతూ.. ప్రజా ప్రతినిధులు,మండల ప్రజలు, సామాజికవేత్తలు, గృహ నిర్మాణదారులు, విద్యావేత్తలు మాట్లాడుతూ.. ఇసుక వ్యాపారంగా మారిపోయిందని, పేదలకు అందని ద్రాక్షగా మారిపోయిందని,పల్లెలకు రాని ఇసుక.. పట్టణాలకు లారీలలో పరుగులు పెడుతుందని ..ప్రభుత్వ ఆన్లైన్ సేవలు.. పట్టణాలకేనా పల్లెలకు కాదా పల్లెలో ఉన్న మానేరు బంగారాన్ని మాయం చేస్తున్నది ఎవరు పట్టణాలకు వ్యాపారంగా పంపిస్తున్నదెవరు ఆన్లైన్ సేవలతో రూపాయలు దండుకుంటున్నది ఎవరు పేదవాడికి దొరకని ఇసుక పెద్దోడికి ఎలా దొరుకుతుంది అని గ్రామాలలో ఇసుక లారీల రాకపోకలతో ప్రమాదాలు జరిగిన సంఘటనలు కోకోలలుగాఉన్నాయి. వీణవంక మండల కేంద్రంలో ఇసుక లారీ బుధవారం రాత్రి ఓ గృహంలోకి దూసుకెల్లగా భారీ ప్రమాదం తప్పి, గృహం ముందు రేకులు ధ్వంసం అయ్యాయి. ప్రాణాపాయం తప్పింది.మండలంలో రోడ్డు వెంట ఉన్న గృహాలలోని ప్రజలు రాత్రి సమయంలో బిక్కు బిక్కుమంటూ గడపవలసిన పరిస్థితి నెలకొన్నాయి. ఏ సమయంలో ఏ ప్రమాదం ఎటు నుంచి ప్రమాదం వస్తుందనే సందిగ్ధంలో పల్లె ప్రజలు ప్రాణ భయంతో బతుకుతున్నారు. భారీ ఇసుక వాహనాల రాకపోకలతో దుమ్ము దుళి తో గ్రామాలు భ్రష్టుపడుతూ, గ్రామంలో ప్రజలు అనారోగ్యన బారిన పడుతూ... రోడ్లు పూర్తిగా ధ్వంసమై గుంతలుగా మారుతూ..ప్రమాదాలు జరిగిన అధికారులు పట్టింపు లేక పల్లె ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు.ఇలా జరిగితే మానేరు తీరాలు బొందల గడ్డ గా మారి.. ప్రకృతి వినాశనం ప్రారంభం కానుందని ..భూగర్భ జలాలు తగ్గి.. నీరు అడుగంటిపోయి.. మరికొన్ని రోజులలో కరువు తాండవం చేయనుందని ..పల్లెల నుండి ఇసుకను పట్టణాలకు తరలించి వ్యాపారం చేస్తున్న, గ్రామాల అభివృద్ధి కోసం ఆలోచించకపోవడం అధికారుల నిర్లక్ష్యంఅని గ్రామస్తుల దురదృష్టంఅని ఇకనైనా ప్రకృతి వనరులను కాపాడుదాం.. మన పల్లెలను మనం రక్షించుకుందామని మండల ప్రజలందరం ప్రకృతి వనరుల సంరక్షణకు ఏకంగా కదులుదాం అని పిలుపునిచ్చారు.

# కులగణనపై సుప్రీం కోర్టు తీర్పు చారిత్రాత్మకం : పొలాస నరేందర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 21, తెలంగాణ పత్రిక

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణనలో కులగణన కూడా నిర్వహించాల్సిందేనని సుప్రీం కోర్టు స్పష్టం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని బీసీ సాధికారిత సంఘం తెలంగాణ జిల్లాల ఇంచార్జీ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ పేర్కొన్నారు. ఈ తీర్పును బీసీ సంఘం తరఫున స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేశారు.గత ఏడాది సెప్టెంబర్ 3న గుమ్ముల సుధాకర్ అనే వ్యక్తి సుప్రీం కోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేసి, దేశంలో కులగణన అవసరం లేదని, కులాల వివరాలు ఇప్పటికే ప్రభుత్వానికి అందుబాటులో ఉన్నాయని వాదించారని తెలిపారు. అయితే సుప్రీం కోర్టు ఆ పిటిషన్‌ను పరిశీలించి, సంక్షేమ పథకాల రూపకల్పనకు వెనుకబడిన వర్గాల ఖచ్చితమైన లెక్కలు అవసరమని స్పష్టం చేస్తూ కులగణన చేపట్టాల్సిందేనని తేల్చి చెప్పిందన్నారు. సుధాకర్ దాఖలు చేసిన పిల్‌ను ధర్మాసనం కొట్టివేయడం బీసీల ఘన విజయమని నరేందర్ పేర్కొన్నారు. కులగణన అనేది ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఖచ్చితమైన జనాభా గణాంకాలు తప్పనిసరి అని ఆయన అన్నారు.1990లో మండల్ కమిషన్ సిఫారసుల ఆధారంగా అప్పటి ప్రధాని వీ.పీ.సింగ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించగా, బీసీ వ్యతిరేక శక్తులు కోర్టులను ఆశ్రయించి ఆ అమలును 1993 వరకు అడ్డుకున్నాయని గుర్తు చేశారు. అలాగే 2018లో కేసీఆర్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కల్పించిన రిజర్వేషన్లు, తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీవో నెం.9 ద్వారా కల్పించిన 42 శాతం రిజర్వేషన్లను కూడా కోర్టుల ద్వారా అడ్డుకునే ప్రయత్నాలు జరిగాయని ఆరోపించారు.జనగణనలో కులగణన జరగకుండా కూడా కొందరు కోర్టులను ఆశ్రయించి తీవ్రంగా ప్రయత్నించారని నరేందర్ విమర్శించారు. బీసీల హక్కులు, ఆత్మగౌరవానికి భంగం కలిగించే చర్యలు మానుకోవాలని బీసీ వ్యతిరేక శక్తులకు విజ్ఞప్తి చేశారు. బీసీల పోరాటం ఏ



ప్రభుత్వానికి, ఏ వర్గానికి, ఏ మతానికి వ్యతిరేకం కాదని, తమ హక్కుల సాధన, ఆత్మగౌరవ పరిరక్షణ, జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో సముచిత వాటా -- కోటా సాధించుకోవడానికేనని స్పష్టం చేశారు.సుప్రీం కోర్టు తీర్పు మేరకు దేశ జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు.

# బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణా నివారించడం పై అధికారులకు ఆదేశాలు జారీ




**-సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి**
**-మణుగూరు సబ్ డివిజన్ పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో**
**-ఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 21

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మణుగూరు సబ్ డివిజన్ పోలీసు అధికారులతో గురువారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా దృష్టి సారించాలని అదేవిధంగా పశువుల అక్రమ రవాణా పై ప్రత్యేకంగా నిఘా ఉంచాలని తెలిపారు. అనంతరం అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని తెలిపారు.గంజాయి అక్రమ రవాణా, మట్కా, క్రికెట్ బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా



ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చేసి నేరాల నియంత్రణకు పాటుపడాలని అన్నారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు నాగబాబు, అశోక్, వెంకటేశ్వర్లు, ఎస్సైలు సురేష్ , పి.వి.ఎన్ రావు, నగేష్, రాజేష్ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం -- వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 21, తెలంగాణ పత్రిక



వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయ ఆలయ ఆవరణంలో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రోజు న అన్నప్రసాదం మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు మాట్లాడుతూ నాగుల మనీషా పవన్ గౌడ్ దంపతుల పేరుమీద యాచకులకు అన్నప్రసాదం మరియు వాటర్ బాటిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నాగుల మనీషా పవన్ గౌడ్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు, మల్కాపురం ప్రశాంత్ గౌడ్, నందగిరి సత్యం గౌడ్, వేముల సతీష్,వాసాల హరిప్రసాద్,గోటి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలు

మిర్యాలగూడ ప్రతినిధి//మే 21:(తెలంగాణ పత్రిక):-




నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధ – బాలకృష్ణ, వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష – నవీన్, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన వర్ధంతి వేడుకల్లో పాల్గొని, ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకొనరు. రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌక్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ సాంకేతిక ప్రగతికి, యువతకు ఓటు హక్కు కల్పించడంలో రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమైనదని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం దిగుమతి చేసుకునే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని

**-వెల్దుర్తి తహసిల్దార్ శ్రీనివాస్**

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 21 (తెలంగాణ పత్రిక):





మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం దిగుమతి చేసుకునే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసామని వెల్దుర్తి తహశీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని రైస్ మిల్లులను సందర్శించారు. రైస్ మిల్లుల వద్ద మూడు రోజుల నుండి ధాన్యం లోడుతో వేసి ఉన్న ట్రాక్టర్లు, లారీలు దిగుమతి చేస్తున్న విధంగా హమాలీలను ఏర్పాటు చేయాలని యజమానులకు సూచించారు. సీరియల్ పద్ధతిలో ధాన్యం లారీలు, ట్రాక్టర్లకు దిగుమతి చేసుకుంటామని రైతులు ఆందోళన చెందవద్దు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్ రైతులు పాల్గొన్నారు.

## 44వ జాతీయ రహదారిపై కంటైనర్ అగ్ని ప్రమాదం

**-8 కార్లు దగ్ధం**

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 21 (తెలంగాణ పత్రిక):

తూప్రాన్ శివారులో గల నాగులపల్లి బైపాస్ వద్ద 44వ జాతీయ రహదారిపై మధ్యాహ్న సమయంలో ఓ ట్రక్కు తగలబడడంతో అందులో 8 కార్లు తగలబడిపోవడంతో వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడం జరిగింది వారు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోనికి తీసుకువచ్చారు. నాగపూర్ నుండి కాకినాడకు వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఇంజన్లు మంటలు వ్యాపించాయని సిఐ వెంకట రాజా గౌడ్, ఎస్సై గంగరాజు తెలిపారు.

## రైతులకు ఉపశమనం కలిగించాలి: బిజెపి

పాపన్నపేట, మే 21:(తెలంగాణ పత్రిక)



ప్రస్తుతం రైతులు పండించిన దాన్యం మండల వ్యాప్తంగా పంట అంతా రోడ్లమీదనే పెట్టుకొని రైతులు నానా అవస్థలు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ గారు ఎంఎస్పీ ధరకు ధాన్యాన్ని కొంటూ గన్ని బ్యాగులు సుతిలి ట్రాన్స్పోర్ట్ చార్జీలు గిడ్డంగుల చార్జీలు అన్ని రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లిస్తూ తెలంగాణ రైతులకు ఇబ్బంది కాకుండా చేయమంటే రాష్ట్ర ప్రభుత్వం వారి అసమర్ధ పాలన వల్ల చేతకానితనం వల్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వలన రైతులు పండించిన పంటను అమ్ముకోలేక నానా అవస్థలు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి శాఖ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్వో కు మెమోరాండం అందజేశారు. పాపన్నపేట మండల తాసిల్దార్ గారికి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ తక్షణం రైతులు పండించిన పంటను ఈ వారం రోజుల వ్యవధిలో తరలించి రైతుకు సత్వర ఉపశమనం కలిగించినట్లయితే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బి కొండా రాములు, ప్రధాన కార్యదర్శిలు లక్ష్మణరావు, నాగభూషణం మండల ఉపాధ్యక్షులు బొక్కల భాగేష్, మల్లేశం,మండల కార్యదర్శి వెంకట్, సుంకరి కిష్టయ్య, సాయిబాబా, ఓబిసి మోర్చా వడ్ల బాగేష్, బీజేవైఎం అధ్యక్షులు జగదీష్ ,మండల నాయకులు సంతోష్, శంకర్ గౌడ్, గోపాల్, సుధాకర్ ,రాజు, కోశాధికారులు డాక్టర్ రాజేందర్ ,చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ని కలిసిన తెలంగాణ ఉద్యమకారుల పోరం నాయకులు

-జూన్ 2న జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే ఆహ్వానం



మిర్యాలగూడ ప్రతినిధి//మే 21:(తెలంగాణ పత్రిక):-

జూన్ 2వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరపాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు కోరారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, తెలంగాణ ఉద్యమ నాయకులు మారం శ్రీనివాస్, మహమ్మద్ అస్లాం, మాలోతు దశరథ నాయక్, బంటు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రతినిధులు ఎమ్మెల్యేతో ఆవిర్భావ వేడుకలపై చర్చించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ఉద్యమంలో పాల్గొన్న ముఖ్య నాయకులను, ఉద్యమకారులను సన్మానించాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను, ఉద్యమంలో పాల్గొన్న నాయకుల త్యాగాలను నేటి తరానికి గుర్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ ఫోరం నాయకులు మంద సైదులు, చీదళ్ల సత్యనారాయణ, ఇక్బాల్, లింగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చలిగల్‌లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం కొరకు స్థల పరిశీలన

జగిత్యాల మే 21 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి



జగిత్యాల జిల్లా రూరల్ మండలం లోని చలిగల్ గ్రామంలో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం స్థలాన్ని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, డైరెక్టర్ జనరల్ వాలంతరి అనితతో కలిసి పరిశీలించారు.

-ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ

జిల్లాలో విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ మేరకు చల్ గల్ లో ఏర్పాటు చేయబోయే పాఠశాల నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలు, విద్యార్థులకు కల్పించాల్సిన మౌలిక వసతులు, భవన నిర్మాణం, రహదారి సౌకర్యాలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విధంగా అన్ని వసతులతో ఆధునిక పాఠశాల నిర్మాణం చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

-ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ

ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు ఈరోజు స్థల పరిశీలన చేయడం జరిగిందని చేపట్టనున్న పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలను సమగ్రంగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకిమ్, సంబంధిత శాఖల అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు సమయపాలన పాటించాలి







-ఐడీఓసీ కార్యాలయంలోని వివిధ శాఖలను ఆకస్మికంగా తనిఖీ చేసిన

-జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 21

ఐడీఓసీ కార్యాలయంలోని వివిధ శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన, క్రమశిక్షణ, ప్రజలకు అందించే సేవలపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్ జిల్లా విద్యాశాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, పౌర సరఫరాల శాఖ, కార్మిక శాఖ, ఉపాధి కల్పన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో సిబ్బంది హాజరు, విధుల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. తనిఖీల సందర్భంగా కలెక్టర్ ప్రతి కార్యాలయంలోని సీట్ల వద్దకు వెళ్లి అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న సీట్లను పరిశీలించి సంబంధిత ఉద్యోగులు ఇప్పటివరకు ఎందుకు విధులకు హాజరుకాలేదని అధికారులను ప్రశ్నించారు. సరైన కారణాలు తెలియజేయకుండా ఆలస్యంగా వస్తున్న సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని, ఈరోజు జీతంలో కోత విధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించిన కలెక్టర్, ప్రతి ఉద్యోగి ఉదయం 10:30 గంటలలోపు తప్పనిసరిగా కార్యాలయాలకు హాజరు కావాలని స్పష్టం చేశారు. విధులకు హాజరైన ప్రతి ఉద్యోగి హాజరు రిజిస్టర్‌లో తప్పనిసరిగా సంతకం చేయాలని సూచించారు. నిర్ణీత సమయానికి కార్యాలయాలకు రాకపోవడం లేదా హాజరు రిజిస్టర్‌లో సంతకం చేయని వారిని గైర్హాజరుగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తారని, ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకూడదని అన్నారు . ప్రతి శాఖలో అధికారులు, ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు.ప్రభుత్వ కార్యాలయాల్లో సమయపాలన, క్రమశిక్షణ, పారదర్శకత పెంపొందించేందుకు ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కార్మికుల సంఖ్యను పెంచాలి





-పనిస్థలాల్లో ఉపాధి హామీ కార్మికులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలి

-జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 22


లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద కొనసాగుతున్న ఏం ఐ ట్యాంక్ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం పరిశీలించారు. గ్రామ శివారులో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లిన కలెక్టర్ అక్కడ పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి వారికి వేతనాలు సకాలంలో అందుతున్నాయా, పనుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు.ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో పనిస్థలాల్లో కార్మికులకు తాగునీరు, నీడ కోసం టెంట్లు, ప్రథమ చికిత్స పెట్టెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పని సమయంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఆక్టివ్ జాబ్ కార్డుల వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 300 జాబ్ కార్డులు ఉండగా ప్రస్తుతం 146 మంది మాత్రమే పనులకు హాజరవుతున్నారని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ఉపాధి హామీ పనులపై గ్రామస్థులకు మరింత అవగాహన కల్పించి అర్హులైన ప్రతి కుటుంబం నుంచి ఎక్కువ మంది పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనులకు హాజరయ్యే కార్మికుల సంఖ్యను పెంచి గ్రామీణ కుటుంబాలకు ఉపాధి అవకాశాలు మరింత విస్తరించేలా చూడాలని ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మాస్టర్ కార్డు లు పరిశీలించి ఒక కుటుంబం నుంచి ఎంతమంది పనులకు వస్తున్నారు, పని దినాలు సక్రమంగా నమోదవుతున్నాయా అనే అంశాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. పనుల నిర్వహణలో పారదర్శకత పాటించాలని, ప్రతి కార్మికుడి హాజరు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులు గ్రామాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలని, నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తూ పనులను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సర్పంచ్ కంగాల అంజలి డిఆర్డిఓ విద్యాచందన, తాసిల్దార్ శిరీష, పంచాయతీ సెక్రటరీ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

-రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ జ సారయ్య

కొత్తగూడ మండల ప్రతినిధి:- మే 21. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, భారతదేశ సాంకేతిక విప్లవ పితామహుడు, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి (ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవం) సందర్భంగా, కొత్తగూడ మండల కేంద్రంలో ఘన నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో, రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య మాట్లాడుతూ.. భారతదేశాన్ని ఆధునిక ప్రపంచం వైపు నడిపించిన గొప్ప దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశంలో నేడు మనం చూస్తున్న ఐటీ, టెలికాం విప్లవానికి ఆయనే పునాది వేశారని గుర్తు చేశారు. యువతకు పెద్దపీట: దేశ రాజకీయాల్లో యువత పాత్ర కీలకమని భావించి, ఓటు హక్కు వయోపరిమితిని 21 ఏళ్ల నుండి 18 ఏళ్లకు తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీదేనని వజ్జ సారయ్య పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలకు అధికారాలను బదిలీ చేసి, గ్రామ స్వరాజ్యానికి నిజమైన అర్థం ఇచ్చిన మహోన్నతుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఉగ్రవాద వ్యతిరేక ప్రతిజ్ఞ: దేశ ఐక్యత, సమగ్రత కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరవీరుడు రాజీవ్ గాంధీ అని, ఆయన వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉగ్రవాద వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. ?రాజీవ్ గాంధీ చూపిన బాటలో నడుస్తూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అలాగే ప్రజా సంక్షేమానికి ప్రతి ఒక్క కార్యకర్త కట్టుబడి ఉండాలని వజ్జ సారయ్య పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ చల్ల నారాయణ రెడ్డి, జిల్లా నాయకులు బానోత్ రూప్ సింగ్, వీరనేని వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య ,బ్లాక్ జనరల్ సెక్రటరీ కాయితోజు ఉపేంద్ర చారి, ఐ ఎన్ టి యు ఎస్. అధ్యక్షుడు నామోజు కృష్ణ, చారి, జిల్లా నాయకులు నోముల ప్రశాంత్, యూత్ మాజీ అధ్యక్షుడు బోయినేని ప్రశాంత్ రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు చొప్పరి కుమార్, నాయకులు డాక్టర్ “దేవర శ్యామ్ సుందర్, వెలుదండి వేణు, చెన్నూరి మహేందర్, రవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్, యూత్ సోషల్ మీడియా భూక్యా రాజు, సోలం వెంకన్న, యాదగిరి కిరణ్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఘనంగా రాజీవ్ గాంధీ కి శ్రద్ధాంజలి ఘటించారు.

# నేడు (22)న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభ





**-సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు**
**-జిల్లాలోని ప్రజలు సభకు తరలివచ్చి విజయవంతం చేయాలి**
**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-ఐడీఓసీలో సమీక్ష సమావేశం**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 21, తెలంగాణ పత్రిక

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22 వ తేదీన శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి సభ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టనున్న జిల్లా స్థాయి సభ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పథకాలపై విస్తృత అవగాహన కల్పించడం, పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, స్థానిక సమస్యలు, అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించడంతో పాటు రాబోయే రోజుల్లో చేపట్టబోయే ప్రభుత్వ పథకాల గురించి తెలియజేయడం, తదితర అంశాలపై ఈ సభ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. మార్చి 6 వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సభలు నిర్వహించడంతో పాటు ప్రతీ వారం వివిధ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లా స్థాయి సభ సిరిసిల్ల పట్టణ రగుడు సమీపంలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఉదయం 10.00 గంటలకు నిర్వహించనున్నామని వెల్లడించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. అలాగే యువజన, క్రీడా వారోత్సవాల సందర్భంగా 22 వ తేదీ సాయంత్రం 06.00 గంటలకు సిరిసిల్ల పట్టణం కొత్త చెరువు వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించడానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు తరలిరావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ రాజేందర్ రెడ్డి, డీఆర్డీఓ లక్ష్మీ నారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, డీపీఆర్ఓ ఏడుకొండలు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ ను రద్దు చేయాలి

**-వానాకాలం వ్యవసాయ ప్రణాళిక ప్రకటించాలి**
**-రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు సిఐటియు నాయకులు డబ్బికారి మల్లేష్.**

మిర్యాలగూడ ప్రతినిధి//మే 21:(తెలంగాణ పత్రిక):-

వానాకాలం సాగు ప్రణాళిక ప్రకటించడంతో పాటు యూరియా పై ప్రవేశపెట్టిన యాప్ ను రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు సిఐటియు నాయకులు డబ్బికార్ మల్లేష్ సంయుక్తంగా కోరారు. గురువారం నాడు స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులను దివాలా తీసే విధానాలకు కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని అందులో భాగంగా ఎరువుల ధరలను పెంచారని వారు తెలిపారు. దీంతోపాటు కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ప్రణాళిక రూపొందించలేదని ఎదవులు సబ్సిడీలపై ప్రకటన చేయలేదని అన్నారు. ఇప్పటికే యురియా పై యాప్ ను ప్రవేశపెట్టి రైతాంగాన్ని ఇబ్బంది పరుస్తుందని ఇలాంటి రైతు వ్యతిరేక విధానం పాల్పడితే తాము పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. వాన కాలపు సీజన్ ప్రారంభమవుతుందని అందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని డి ఏ పి, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉంచాలని అదే విధంగా నాసిరకం విత్తనాలు మార్కెట్లోకి రాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మే 24వ తేదీన రోహిణి కార్తె ప్రవేశించడం ఆ తర్వాత రాష్ట్రంలోకి ఋతుపవనాలు ప్రవేశించి



వానలు పడే అవకాశం ఉందని వార్తలు తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం బ్యాంకు లావాదేవీలు 40% వ్యవసాయ అనుబంధ రంగాలకు రుణాలు ఇవ్వాలని నిబంధన ఉందన్నారు. ఇట్టి నిబంధనను అమలు చేయకపోవడం విచారకరమైన విషయం అని అన్నారు. దీంతో పాటుగా మార్కెట్ కు వచ్చిన ధాన్యము రోజుల తరబడి కొనుగోలు చేయకుండా కాలయాపలు చేస్తున్నారని అన్నారు. దీనికి గోనె సంచులు, లారీలు, గోదాములు అందుబాటులో లేవని కారణం చూపటం సరైన కాదని వారు తెలిపారు. తమది రైతు అనుకూలమైన ప్రభుత్వామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పటం వరకు మాత్రమే పరిమితమవుతుందని ఆచరణలో అమలు చేయడం లేదని వారు విమర్శించారు. దేశానికి వెన్నుముకైనా రైతన్నను ఆదుకునేందుకు ప్రభుత్వాలు ముందుకు రావాలని వారు కోరారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి, సిఐటియు నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, లు పాల్గొన్నారు.

# ఘనంగా మర్రిగూడెంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**-మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు ఆధ్వర్యంలో**

గంగారం మండల ప్రతినిధి మే 21. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం మర్రి గూడెం గ్రామ పంచాయతీలో గురువారం రోజున రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు.. మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు గారి ఆధ్వర్యంలో, ఆధునిక భారతావనికి పునాధులు వేసి, అణగారిన బతుకుల్లో వెలుగు నింపి, ఆఖరి క్షణం వరకు దేశం కోసమే శ్రమించిన మహానేత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని ఘనంగా మర్రి గూడెం లో నిర్వహించారు. మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు మాట్లాడుతూ.. మన భారత దేశ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడు అయినా ఆరవ ప్రధాన మంత్రి మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖను ప్రవేశపెట్టిన నేత, గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ రాజ్ దేశంలో స్థానిక స్వపరి పాలనను బలోపేతం చేయడానికి, పంచాయితీ రాజ్ వ్యవస్థకు చట్టబద్దత కల్పించారు. కంప్యూటర్ అలాగే టెలికాం విప్లం భారతదేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), టెలికాం విప్లవానికి ఆయనే పునాది వేశారు. గ్రామీణ ప్రాంతాలకు సీతం టెలిఫోన్ సేవలు (ఎస్ టిడి/పి సి ఓ) విస్తరించారు. 1989లో రాజ్యాంగ సవరణ చేసి ఓటు హక్కు పొందే వయస్సును, 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించారు. శాంతి ఒప్పంధాలు ఈశాన్య రాష్టాల్లో శాంతిని పునరుద్దరించడానికి అసోం ఒప్పందం, మీజో ఒప్పందం వంటి కీలకమైన శాంతి ఒప్పంధాలపై సంతకం చేశారు. ఆయన కుటుంబ నేపథ్యం భారతదేశపు మొట్ట మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ మనుమడు, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పెద్ద కుమారుడు, ప్రస్తుత పార్లమెంట్ ప్రతిపక్షం నాయకులు రాహుల్ గాంధీ నాన్నగారు. 1984 అక్టోబర్ లో తల్లి ఇందిరా గాంధీ హత్యకు గురికావడంతో, తల్లికి అండగా అనూహ్య పరిస్థితుల్లో అయన కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఆ తరువాత భారతదేశ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. చివరిగా తమిళనాడులోని శ్రీ పెరంబుదూర్ లో 1991 మే 21 జరిగిన ప్రచార సభలో, ఎల్,టి,టి,ఇ. ఉగ్రవాదుల ఆత్మహుతి దాడిలో రాజీవ్ గాంధీ హత్యకు గురయ్యారు. భారతదేశ సాంకేతిక పురోగతికి అలాగే ఆధునికరణకు రాజీవ్ గాంధీ అందించిన సేవలను, గంగారం మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మద్దెల సాంబయ్య, మర్రి గూడెం సర్పంచ్ మేడ స్వరూప సారయ్య, ఉప సర్పంచ్ సువర్ణపాక దీపక్, వార్డు మెంబర్ లు కిరణ్మయి దీనేష్, మద్దెల లక్ష్మి సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లపెల్లి తనీషా, సువర్ణపాక సమ్మరావు, సువర్ణపాక లక్ష్మీనర్సు, బొల్లెపెల్లి నాగేశ్వర రావు, మహమ్మద్ హైమద్, సువర్ణపాక సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి అవుతయిన వరి ధాన్యం అన్నదాత కన్నీటి పర్వతం

ఓదెల 21 తెలంగాణ పత్రిక





ఆరుగాలం కష్టపడి పండించిన పంట దిగుబడి చాలా వచ్చి సంబరపడ్డ రైతుకు కన్నీరే మిగిలింది కాంటబెట్టి. పంపిస్తామన్న సమయానికి అగ్ని దేవుడికి ఆహారం ఇవ్వడం అన్నదాత గుండె తరుక్కుపోయింది కళ్ళముందే కాలిపోతుంటే దిక్కుతోచలేనీ స్థితిలో రైతు ఏడవడం తప్ప మరి ఏమి మిగలలేదు సడన్గా ఎక్కడి నుండి వచ్చిందో తెలియదు కానీ రైతులను నిలువునా ముంచిన సంఘటన ఇందుర్తి గ్రామంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్తే ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామ శివారులో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో పెద్ద ఎత్తున వరి ధాన్యం దగ్ధమైంది. కోత పూర్తయిన అనంతరం పొలాల్లో నిల్వ ఉంచిన వరి ధాన్యానికి అకస్మాత్తుగా మంటలు అంటుకోవడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. మంటలు వేగంగా వ్యాపించి ధాన్యం కుప్పలు, సంచుల్లో నింపిన వడ్లు కాలిపోయాయి. సమాచారం అందుకున్న స్థానికులు, రైతులు తోటి హమాలీలు కలిసి ట్యాంకర్ సహాయం తో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే భారీ నష్టం జరిగింది సుమారు..200 క్వింటల్లా మేల్ ఫిమేల్ హైబ్రిడ్ వరి ధాన్యం మంటల దాటికి పూర్తిగా కాలిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు రైతులు కోరుతున్నారు.

## విద్యుదాఘాతంతో మృతి చెందిన ఎర్ర శోభను స్మరించుకున్న కుటుంబ సభ్యులు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 21, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామానికి చెందిన ఎర్ర శోభ గత ఏడాది విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మరణించి సంవత్సరం పూర్తైన సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ఆమెను భావోద్వేగంతో స్మరించుకున్నారు. "మమ్మల్ని విడిచి వెళ్లి నేటికి సంవత్సరం దాటినా ప్రతి రోజు నీ జ్ఞాపకాలే వెంటాడుతున్నాయి. మన జీవితంలో కలిసి గడిపిన క్షణాలు ఎప్పటికీ మర్చిపోలేనివి. నువ్వు మాట్లాడుతున్న శబ్దం ఇప్పటికీ వినిపిస్తున్నట్లే అనిపిస్తోంది. చిరునవ్వుతో ఎదురుగా కనిపిస్తున్నట్లుగా భావిస్తున్నాం" అంటూ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. "నువ్వు లేని లోటు మాటల్లో చెప్పలేనిది. నీ సన్నిహిత్యం, నీ ఆదరణ ఇప్పుడు జ్ఞాపకాలుగా మాత్రమే మిగిలిపోయాయి. మా గుండెల్లో నీవు శాశ్వతంగా నిలిచిపోయావు. ప్రతి శ్వాసలో నిన్ను తలుచుకుంటూ నీ జ్ఞాపకాలతోనే రోజులు గడుపుతున్నాం" అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ఎర్ర శోభను ప్రేమతో, గౌరవంతో స్మరించుకుంటూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని మనస్పూర్తిగా ప్రార్థించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 21



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల ద్వారా నివాళులర్పించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లాడుతూ నేటి ఐటీ ఇండస్ట్రీ ఇంత అభివృద్ధి చెందిందంటే నాడు స్వర్గీయ రాజీవ్ గాంధీ వేసిన అడుగు పారిశ్రామిక విప్లవంతో భారతదేశాన్ని అభివృద్ధి పరచడంలో రాజీవ్ గాంధీ గారి పాత్ర మరువలేనిదని దేశంలో అనేక ఐఐటి కాలేజీలు ప్రభుత్వ ఆసుపత్రులు విమానాశ్రయాలు రైల్వేస్టేషన్ల వయోజనులకు 18 సంవత్సరాల కె ఓటు హక్కును కల్పించిన ఘనత రాజీవ్ గాంధీ కి దక్కుతుందని వారి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ఈ దేశంలో దేశం కోసం త్యాగం చేసిన కుటుంబం ఏదైనా ఉంది అంటే అది కేవలం ఇందిర గాంధీ కుటుంబమేనని అటువంటి నాయకులను ఈరోజు బిజెపి ప్రభుత్వం విస్మరించడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా వారు ఈ దేశానికి చేసిన సేవలను తీసివేయలేరని రానున్న రోజులో ఈ దేశాన్ని కాపాడుకోవాలంటే రాజీవ్ గాంధీ వారసుడైన రాహుల్ గాంధీ నీ ప్రధాని చేయడమే ఈ దేశానికి శ్రీరామరక్ష అని రాహుల్ గాంధీ ని ప్రదాని చేయడమే కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల లక్ష్యయ మని తెలిపారు దేశాన్ని అభివృద్ధి పరచాలంటే కేవలం రాహుల్ గాంధీకే సాధ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్శ హనుమాన్లు ఓరుగంటి నర్సింలు గంగి స్వామి లింగాపూర్ ఉపసర్పంచ్ రామచంద్రారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కోటలింగం ఎడబోయిన ప్రభాకర్ రాజనర్సు మేడ భాస్కర్ అక్కపల్లి రాజా నరసింహారెడ్డి రాజబోయిన లచ్చయ్య అక్క పెళ్లి బాలయ్య లక్కం నాంపల్లి మల్యాల రాజు వీర్ నుశత్తుల్లా హుసేని నరేష్ నిశాంత్ టేకుమల్ల ప్రవీణ్ పాల్గొన్నారు

## కల్లు గీత కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**-సిద్ధిపేట జిల్లా జైగౌడ ప్రధాన కార్యదర్శి ముస్మీర్ పర్శరాములు గౌడ్....**

నంగునూరు, మే 21(తెలంగాణ పత్రిక):



కల్లు గీత కార్మికులైన గౌడ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాక, గౌడ కులస్తులను ఆర్థికంగా బలోపేతం చేసే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని జై గౌడ సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ముస్మీర్ పర్శరాములు గౌడ్ డిమాండ్ చేశారు. నంగునూరులో గురువారం ముస్మీర్ పర్శరాములు గౌడ్ విలేఖరులతో మాట్లాడుతూ జూన్ 2న తెలంగాణ వ్యాప్తంగా కొత్త పెన్షన్లు మంజూరు చేస్తున్న సందర్భంగా గౌడ కులానికి చెందిన వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. 18 ఏళ్ల వయసు దాటిన ప్రతి ఒక్కరికీ గౌడ కుల ధ్రువీకరణ పత్రం ఆధారంగా కల్లుగీత కార్మిక లైసెన్స్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గౌడ బిడ్డ పుట్టుకతోనే వృత్తితో అనుబంధం కలిగి ఉంటాడని చెప్పారు. తాటిచెట్లు ఎక్కిన వారికే కాకుండా గౌడ కుల ధ్రువ పత్రం ఉన్న ప్రతి ఒక్కరికీ లైసెన్స్ ఇవ్వాలని కోరారు. లైసెన్స్ లేని 50 సంవత్సరాలు దాటిన గౌడలకు ప్రత్యేకంగా పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఎన్నో సంవత్సరాలుగా గౌడ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి మండల కేంద్రంలో గౌడ సామూహిక భవనాలు, గౌడ విద్యార్థుల కోసం వసతి గృహాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. గౌడ సమాజ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి గౌడల హక్కులను, గౌరవాన్ని కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## హౌజింగ్ బోర్డులో విఘ్నేశ్వర ఎస్టేట్ లో ఉన్న ఎస్ కే వై బార్ ను అక్కడినుండి మార్చాలి

**-ప్రభుత్వానికి బార్ షాపులు ముఖ్యమా? విద్యార్థులు, విద్యాసంస్థలు ముఖ్య మా?**

**-అధికారులు తక్షణమే స్పందించాలి ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్**

మిర్యాలగూడ ప్రతినిధి//మే 21:(తెలంగాణ పత్రిక):-



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో డీటీ చాంద్ పాషా కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్లగోండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోనీ హౌసింగ్ బోర్డ్ కాలనీలో మెయిన్ రోడ్డు పై ఉన్న విఘ్నశ్వర ఎస్టేట్లో స్కై బార్ ఏర్పాటు చేయడం జరిగింది. పక్కనే 10 అడుగుల దూరంలో సుమారు 800 మంది చదువుకునే ప్రైవేట్ పాఠశాల లిటిల్ ఫ్లవర్ స్కూల్ గత 20సంవత్సరాల నుండి అక్కడే ఉండడం జరిగింది. ఈయొక్క బార్లో మద్యం తాగి ఇష్టానుసారంగా అసభ్యకరమైన పదజాలంతో వారు మాట్లాడుకునే మాటలు అన్నీ ఆ యొక్క పాఠశాలలో తరగతి గదులకు వినిపిస్తున్నాయి. మరియు ఆ యొక్క బార్లో సీసాల సౌండ్ సైతం పాఠశాల ఆవరణలోకీ శబ్దాలు వినిపిస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల సమీపంలో గాని దేవాలయాలు దగ్గర గా వున్న చోట వైన్స్ షాపులు,బార్ షాపులు వుండవద్దని తమరి దృష్టి కి తీసుకోస్తున్నాం. మరో 20రోజుల్లో విద్యా సంస్థలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులు తరగతి గదిలో ఏకాగ్రత ను దెబ్బ తీయకుండా వుండాలని తక్షణమే ఈ బార్ ను ఆయా పాఠశాల ఆవరణ లో నుండి తోలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు సైతం పాఠశాల ఆవరణలో బార్ పడింది.తమ పిల్లల చదువులు ఏటు పోతాయో అని ఆందోళనలో వున్నారు. ఇటు విద్యార్థుల కు, విద్యార్థుల తల్లిదండ్రులు లకు న్యాయం చేయాలని కోరుతున్నాం. లేని పక్షంలో విద్యా సంవత్సరం ప్రారంభం లో విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ పాల్గొన్నారు.

## మహిళా కమిషన్ మెంబర్ గా నూనావత్ రాధాబాయి ప్రమాణ స్వీకారం

గూడూరు మండల ప్రతినిధి:- మే 21. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, రాములు తండా గ్రామపంచాయతీకి చెందిన, నూనవత్ రాదాబాయి మహిళా కమిషనర్ మెంబర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. తధానంతరం గూడూరు మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవపెద్ది అమరేందర్ రెడ్డి, ఐలబోయిన సమ్మక్క, మాజీ వార్డ్ మెంబర్ హెచ్ శివ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు, నూనావత్ రాధా భాయికి శుభాకాంక్షలు తెలియజేసి, అభినందించారు.

# సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం చేయండి





**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మే 21 (తెలంగాణ పత్రిక):

జిల్లాలో నిర్మాణంలో భాగంగా స్లాబ్ లెవెల్లో ఉన్న అన్ని గృహాలు పూర్తి స్థాయిలో నిర్మించి సామూహిక గృహ ప్రవేశాల కోసం కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రారంభించేందుకు సిద్ధం చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె హైమవతి అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్లు, ఏంజీఎన్ ఆర్ఈజీఎస్, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం నూతన ఘన వ్యర్థాల నిర్వహణ-2026 గూర్చి, ఎంపిడిఓ, ఎంపీఓ, గృహనిర్మాణ, ఏపిఎం, పంచాయతీ రాజ్, ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా సామూహిక ఇందిరమ్మ గృహ ప్రవేశాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మన జిల్లాలో నిర్మాణంలో స్లాబ్ లెవెల్ లో ఉన్న అన్ని గృహాలు పూర్తి స్థాయిలో నిర్మించి సామూహిక గృహ ప్రవేశాలు కార్యక్రమంలో ప్రారంభించేందుకు అధికారులు సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. మండలాల గ్రామాల వారిగా ఎన్ని శాంక్షన్, ఎన్ని మార్కింగ్, నిర్మాణంలో ఎన్ని బేస్ మెంట్, స్లాబ్, గోడల స్థాయిలో, పే మెంట్ వివరాలు, మార్కింగ్ చేసుకుని నిర్మాణం ఆపేసిన గృహాలు వంటి వివరాలను అధికారులతో ఆరా తీశారు. మండల పరిషత్ అధికారులు గృహ నిర్మాణ ఇంజనీరింగ్ అధికారులే గ్రామాల వారిగా లబ్ధిదారులను కలిసి నిర్మాణం లోని గృహాలను వేగంగా పూర్తి చేయించాలని మార్కింగ్ చేసుకుని ఇంటి నిర్మాణం ప్రారంభించని వారు పనులు మొదలు పెట్టాలని శాంక్షన్ అయిన కూడా ఇప్పటి వరకు మార్కింగ్ చేసుకుని లబ్ధిదారులు మార్కింగ్ చేసుకునేలా పని చెయ్యాలని ఆదేశించారు. ఈ నెల 30 వరకు మార్కింగ్ పెండింగ్ ఉన్నవి పనులు మొదలు పెట్టాలని లేనియెడల డిలీట్ చెయ్యాలని ఆదేశించారు. ఏంజీఎన్ఆర్ఈజీఎస్ గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం, సిసి రోడ్లు, డ్రైనేజీ, వీఓ భవనాలు, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ బిల్డింగ్స్, పెడరేషన్ బిల్డింగ్స్, కాంట్రాక్టర్ ముందుకు రాని యెడల కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లతో సమావేశం పరిచి పనులు మొదలయ్యేలా పని చెయ్యాలని ఎంపిడిఓ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రోజు వారిగా పని చేసిన మట్టుకు ఎఫ్టిఓ జెనరేట్ చెయ్యాలి. జూన్ 15 వరకు పనులు పూర్తి చెయ్యాలి. పి ఎచ్ సి, సబ్సెంటర్ ల మేజర్ మైనర్ రిపేర్లు సైతం పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకం ప్రస్తుతం రోజు 53వేలు లేబర్ సంఖ్య ఉందని ఈ లేబర్ సంఖ్య ఎక్కువ మొత్తంలో పెంచాలని ఆదేశించారు. లేబర్ సంఖ్య పెరిగితేనే మెటీరియల్ కాంపోనెంట్ కింద చేపట్టే పనులు పెంచుకోవచ్చని సూచించారు. ప్రతి గ్రామం వారిగా ఒక టార్గెట్ ప్రకారం పనులు చేపట్టాలని తెలిపారు. ప్రతి రోజు గ్రామాల్లోకి ఉదయం 7 గంటలకు ఉపాధి హామీ పథక పనులను అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ సంవత్సరం వనమ హోత్సవంలో జిల్లా 15 లక్షల టార్గెట్ కేటాయించారని నర్సరీలు నిర్వహణ చెయ్యాలని, ఎస్ ఎచ్ జీ మహిళలతో ఒక సమావేశం నిర్వహించి ప్రణాళికను రూపొందించుకోవాలి. ముందుగా సైట్ లు గుర్తించాలని ఎంపిడిఓ లను ఆదేశించారు. రోడ్ వెంబడి కాకుండా ఎక్కువ సంవత్సరాలు ఉండేలా చెట్లను పెట్టాలని ఆదేశించారు. మండలాల్ వారిగా టార్గెట్ ఫిట్టింగ్ పనులు చేయూత పెన్షన్ ఫేస్ రికగ్నైస్ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని డెత్ కేస్ లకు తప్పనిసరిగా మరణ ధృవీకరణ పత్రం తీసుకోవాలని ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం నూతన ఘన వ్యర్థాల నిర్వహణ-2026, నిధులు ప్రాధాన్యత ప్రకారం సర్పంచ్ జనరల్ బాడీ నేతృత్వంలో తీర్మానం ప్రకారం వినియోగించుకోవాలని ఆదేశించారు. కమిషనర్ పంచాయతీ రాజ్ ఇచ్చిన నియమావళి ప్రకారం గ్రామాల్లో కార్యక్రమాలు పగడ్బందిగా నిర్వహించాలని ఎంపిడిఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిపిఓ రవీందర్, పంచాయతీ రాజ్ ఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం జే పి బ్రాండింగ్ క్రియేట్ చేయాలి

**-విద్యార్థులకు సమగ్ర విద్యాబోధన జరగాలి**

**-8 వ తరగతి నుండే నీట్ ,ఎంసెట్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ చేయాలి**

**-100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలకు అభినందనలు ఫలితాలు తక్కువగా వచ్చిన ప్రిన్సిపాల్ లకు హెచ్చరిక**

**-మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలపై సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

పెద్దపల్లి, ప్రతినిధి మే 21 ( తెలంగాణ పత్రిక )



మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయాల పనితీరు పై మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినపాఠశాలల ప్రిన్సిపాల్స్ ను అభినందించారు. ఫలితాలు తక్కువగా వచ్చిన గురుకుల విద్యాసంస్థలు కారణాలు సమీక్షించుకోవాలని ఆయన సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం మంచి ఫలితాలు సాధించేలా పని చేయాలిన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు వచ్చే విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండాలని ఆదిశగా అధ్యాపక బృందం పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువులతో పాటు ఆటలు , సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్, ఏఐ, తదితర అంశాలపై ఉన్నత స్థానాలకు ఎదిగేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలను అభిందించడంతో పాటు ఉత్తీర్ణత శాతం తక్కువగా వచ్చిన పాఠశాలల ప్రిన్సిపాల్ లను మందిలించారు. వచ్చే విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు రాబట్టాలని సూచించారు. గతంలో 327 స్కూల్ లలో 301 స్కూల్ లో ప్రైవేట్ భవనాల్లో ఉన్నాయని, ప్రభుత్వం విద్యకు ప్రధాన్యత ఇవ్వడం తో గురుకులాలు అద్భుతంగా పని చేస్తున్నాయనీ తెలిపారు. గురుకుల పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, ప్రభుత్వం మెస్ ఛార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వం మీద విశ్వాసంతో ,అధ్యాపకుల విశ్వాసంతో తమ పిల్లలను గురుకులాలకు పంపిస్తున్నారనీ తల్లిదండ్రుల కన్నా ఎక్కువగా ఉపాధ్యాయులతోనే పిల్లలు సమయం ఇస్తారని తమ సొంత పిల్లల మాదిరి విద్యార్థులను చూసుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచైనా,చెడైనా అధ్యాపకులు దిక్సూచి అని తెలిపారు. 2026-27 సంవత్సరానికి రాష్ట్రంలోని అన్ని బీసీ సంక్షేమ శాఖ గురుకులాలు మరింత సమర్థ వంతంగా విజయాలు సాధించాలనీ ఆకాంక్షించారు. ఎవరిని ఇబ్బంది పెట్టి పని చేయించుకోవడం లేదనీ పూర్తి స్థాయిలో విద్యా బోధన జరగాలనీ ఆదేశించారు.ప్రైవేట్ భవనాల్లో నెల వారి అద్దె కడుతున్నప్పటికీ మౌలిక సదుపాయాలు లేకపోతే కల్పించుకునే బాధ్యత ప్రిన్సిపల్ లది సూచించారు. టాయిలెట్స్, ఫ్యాన్స్,ఇతర మౌలిక సదుపాయాలు ఏం ఇబ్బందులు లేకుండా చూసుకోవాలనీ తెలిపారు. ఎంజేపీ గురుకులాలు అద్భుతంగా ఉండాలంటే అందరూ కలిసి సమిష్టి గా ఒక కుటుంబం లాగ పని చేయాలన్నారు.పిల్లల ఉజ్వల భవిష్యత్తు జ్ఞాపకులపై ఆధారపడి ఉందన్నారు. సమాజంలో ఏ విధంగా బతకాలి , డిసిప్లెన్, తల్లిదండ్రుల తో ఎలా వ్యవహ రించాలి పెద్దలతో ఎలా మాట్లాడాలి అని విద్యార్థులకు నేర్పించాలని సూచిం చారు.చిన్న చిన్న కారణాలతో గురుకులాల్లో సూసైడ్ జరుగుతున్నాయని విద్యార్థుల్లో మనో ధైర్యాన్ని కల్పించాలని వారిలో మోటివేటివ్ కల్పించా లన్నారు. జిల్లాలో ఉన్న స్కూల్స్ వారిగా సమీక్ష లు చేస్తూ వంద శాతం ఫలితాలు వచ్చిన స్కూల్స్ అభినందిస్తూ.. తక్కువ ఫలితాలు వచ్చిన స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలనీ సూచించారు. అధ్యాపకులంతాఎంజేపీ కి బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేయాలనీ పేర్కొన్నారు.ఇతర రాష్ట్రాల వారు కూడా మన విద్యా విధానం వచ్చి ఇక్కడ అధ్యయనం చేసేలా సమర్థవంతంగా పనిచేయా లన్నారు. పదవ తరగతి 98.45 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల సెక్రెటరీ సైదులు తో పాటు ప్రిన్సిపల్ లను అభినం దించారు.500 పైన వచ్చిన మార్కులు 9788 మంది విద్యార్థులకు వచ్చాయనీ204 ఎంజేపీ గురుకులాలు 100 శాతం ఫలితాలు సాధించాయనీ సంతోషం వ్యక్తం చేశారు.65 స్కూల్స్ వెనుకబడి ఉన్నాయనీ ఆ స్కూల్స్ ఆత్మపరిశీలిన చేసుకోవాలి ఉత్తీర్ణత తక్కువగా వస్తె మంచిది కాదనీ హెచ్చరించారు.ఫెయిల్ అయిన విద్యార్థులు తెలుగు లో సబ్జెక్ట్ లో ఎక్కువగా కనిపిస్తున్నారనీ తెలుగు లో ఫెయిల్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ప్రతి స్కూల్ లో ర్యాంకర్ల ఫోటో లతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలనీగ్రామాల్లో గురుకులాల్లో వచ్చిన మార్కులు ఫలితాలు విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 90.31 శాతం ,ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో 97.72 శాతం , ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం లో 85.80 శాతం, ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 95.81 శాతం పాస్ శాతం ఉందని 900 పైన మార్కులు సాధించిన విద్యార్థులు 4183 మంది విద్యార్థులు ,980 మార్కులు పైన 496 మంది విద్యార్థులు సాధించారనీ ఇంటర్మీడియట్ లో తక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చిన గురుకులాలను హెచ్చరి ంచారు.35 విద్యా సంస్థలు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాయనీ అభినందించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 8 విద్యా సంస్థలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు. ఎంజేపీ లో చదివిన పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులకు నేరుగా ఇంటర్మీడియట్ తరగతులకు అడ్మిషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవా లన్నారు.గురుకుల పాఠశాలల్లో అవసరమైన మౌళిక సదుపాయాలు ఇంకా ఏమి అవసరమని ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. ఇంటర్మీడియట్ లో వచ్చిన ఫలితాలు మాదిరి tgeapcet లో ర్యాంకులు రావాల న్నారు. ప్రతి గురుకుల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామన్నారు.8 వ తరగతి నుండే నీట్ ,ఎంసెట్, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ చేయించా లన్నారు. జిల్లాలో గురుకుల పాఠశాలలు విజిట్ చేస్తాంమని పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ తప్పనిసరి చేసి ఎంజేపీ కి బ్రాండ్ ఇమేజ్ క్రియేట్ చేయాల న్నారు. సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి, మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల సెక్రటరీ సైదులు, ఆర్సీవో లు ,ప్రిన్సిపల్ లు హాజరయ్యారు.

# వేములవాడ అర్బన్ మండల స్థాయి వరకు అన్నపూర్ణ స్వచ్ఛంద సేవ సంస్థ సేవలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 21, తెలంగాణ పత్రిక

అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున నిర్వహిస్తున్న ప్రస్తుత సేవలను మరింత పెంచేందుకు ట్రస్ట్ నిర్వహకులు నిర్ణయం తీసుకున్నారు ఇన్ని రోజులు వేములవాడ పట్టణ పరిధి వరకే ఉండే అంతక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా భోజనం పంపిణి కార్యక్రమాన్ని వేములవాడ అర్బన్ మండల పరిధి వరకు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు వేములవాడ పట్టణ మరియు అర్బన్ మండల పరిధిలో దురదృష్ట వాసత్తు ఎవరైనా మరణించినట్టాయితే వారి కుటుంబ సభ్యులు గాని స్థానికులు గాని ట్రస్ట్ కు సంబందించిన ఫోన్ 8919376459, 9032933350, నెంబర్లకు సమాచారం అందివ్వగానే సకాలంలో వారి కుటుంబ సభ్యులకు భోజనం తయారు చేసి పెట్టడం జరుగుతుందని ట్రస్ట్ చైర్ పర్సన్ మరియు కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారు, అన్నపూర్ణ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా వీరు చేస్తున్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ప్రతిరోజు అన్నదానం అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ కార్యక్రమం మరియు అంత్యక్రియల అనంతరం మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులకు సకాలంలో ఉచితంగా భోజనం లాంటి కార్యక్రమాలు చేస్తున్న ట్రస్ట్ నిర్వాహకులకు వేములవాడ పట్టణ మరియు అర్బన్ మండల ప్రముఖులు ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు, అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు తోట లహరి మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో గత కొన్ని సంవత్సరాల నుండి దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ పేదలకు వైద్య పరంగా సాయం లాంటి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అలాగే పేదలకు సహాయం చేయాలన్న ఆలోచన ఎవరికైనా ఉన్నట్లైతే



వారు ట్రస్ట్ ఫోన్ నెంబర్లను సంప్రదిస్తే మానవ దృక్పథంతో మీరు చేయాలనుకున్న సేవల గురించి వారు వివరిస్తారని ట్రస్టు నిర్వాహకులు తోట లహరి అన్నారు,

# చైన్ స్నాచింగ్ దొంగల ముఠా అరెస్ట్.... డీఎస్పీ రాజశేఖర్ రాజు

-రెండు పుస్తకాలు తాడులు, మూడు బైకులు, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం,-

మిర్యాలగూడ ప్రతినిధి//మే 21:(తెలంగాణ పత్రిక):-

జప్తి వీరప్పగూడెంలో ముసలమ్మ మెడలో బంగారు పుస్తెలతాడును బైకు దొంగతనం చేసిన నలుగురు వ్యక్తులను పట్టుబడి చేసినట్లు మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. గురువారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వేపల సింగారం హుజూర్నగర్ మండలానికి చెందిన సూరోజు భార్గవ చారి, పఠాన్ అష్రఫ్, దండగల వినోద్ కుమార్, శివ నాగ మల్లికార్జునరావు లు జప్తి వీరప్పగూడెంలో ఒక నెల రోజుల పాటు రెక్కీ నిర్వహించి బైసిని లక్ష్మమ్మ కిరాణా షాపు నడుపుకుంటూ ఉండేదని పథకం ప్రకారం గత నెల 28న జప్తి వీరప్ప గూడెం గ్రామానికి నలుగురు స్నేహితులు గ్రామానికి వచ్చి ఇద్దరు ఊరికి కాపలా కాస్తుండగా భార్గవ చారి పటాన్ అస్సలు లక్ష్మమ్మ కిరణా షాప్ వద్ద మద్యం తాగి 500నోట్ ఇచ్చి ఆమె ఇంట్లోకి వెళ్లి చిల్లర తేవటానికి వెళ్లడానికి గమనించి మెడలోని పుస్తెలతాడును లాక్కొని ఇస్తే చంపుతానని బెదిరించి అక్కడే ఊరి చివర కాపలా ఉన్న స్నేహితులతో పారిపోయినట్లు తెలిపారు. జప్తి వీరప్పగూడెంలోని వినోద్ కుమార్ వారి బంధువుల దగ్గర దిన కార్యక్రమాలకు వచ్చి తిరిగి వెళుతుండగా చింతపల్లి గ్రామాల్లో కళ్ళు



గీయడానికి వెళ్లి అక్కడే పార్కు చేసిన స్పెండర్ ప్లస్ బైక్ ను కూడా దొంగతనం చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుండి రెండు బంగారు పుస్తెలతాడులు, మూడు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్పి శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు డిఎస్పి రాజశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, ఎస్సై లక్ష్మయ్య, వారి సిబ్బందితో సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా చాకచక్యంగా పట్టుకున్నాశీదుకు వారిని వారి సిబ్బందిని అభినందించారు. గ్రామాలలో సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలి గ్రామాలలోని సర్పంచులు తమ ఊర్లలోని మూలమలుపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే ఇలాంటి నేరాలను వెంటనే ప్రతిఘటిం చవచ్చునని వ్యసనాలకు బానిసలై కొత్త వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారని వారిని గుర్తించడం కష్టతరం అవుతుండడంతో ప్రతి గ్రామణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డి.ఎస్.పి రాజశేఖర్ రాజు సూచించారు.

# తారకరామ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం






ఓదెల 21 తెలంగాణ పత్రిక

స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఓదెల తారకరామ కాలనీలో గురువారం సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు ఎస్సై దికొండ రమేష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ రావు మాట్లాడుతూ.. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని అన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్తులు,షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర సమయాల్లో డయల్ 100 చేయాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని పేర్కొన్నారు. వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలని, ప్రతి వాహనదారుడు తమ తమ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ కలిగి ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ఫోన్ కి వచ్చే లింక్స్ ఓపెన్ చేయకూడదని, మీ ప్రమేయం లేకుండా మీ మొబైల్ ఫోన్ కి వచ్చే ఓటిపి ఎవరికి కూడా చెప్పవద్దు అని, ఒకవేళ సైబర్ మోసానికి గురైనట్లు మీరు గుర్తిస్తే వెంటనే 1930 కి కాల్ చేయాలని ప్రజలకు సి ఐ విజ్ఞప్తి చేశారు. గంజాయి, జూదం లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, కాలనీలో గంజాయి తాగినా, విక్రయించినా నేరమని, గంజాయికి సంబంధించిన సమాచారం ఉంటే పోలీస్ కి సమాచారం అందించాలన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల్లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని వాటి ప్రాముఖ్యతను వివరించారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా మీ మీ ప్రాంతాల్లో సంచరిస్తే డయల్ 100 కానీ, స్థానిక పరిధిలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సి ఐ వెల్లడించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలందరూ పోలీసులకు సహకరి ంచాలని కోరారు. ప్రజలందరూ నేరాల నియంత్రణకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని సిఐ రంజిత్ రావు కోరారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని ట్రక్కు డ్రైవర్ మృతి

రాజేంద్రనగర్ ప్రతినిధి మే 21 తెలంగాణ పత్రిక.

శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తమిళనాడుకు చెందిన ట్రక్కు డ్రైవర్ రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తమిళనాడు రాష్ట్రానికి చెందిన రామ్ కుమార్ మురుగేసన్ శక్తిమాన్ ట్రాన్స్పోర్ట్ కంపెనీలో ప్యాకింగ్ కవర్ లోడ్ చేసుకొని శంషాబాద్ మండలం గండిగూడ పరిధిలో తమిళనాడు లారీ ట్రాన్స్పోర్ట్ వద్దకి చేరుకున్నాడు. తినడానికి వెళ్లి వస్తుండగా రోడ్డు దాటే క్రమంలో ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.



## వడ్లు కొనడం లేదు గంజాయి పంట కైనా అనుమతి ఇవ్వండి

-అధికారుల ముందే రైతుల డిమాండ్

కామారెడ్డి , మే21,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



వరి పంట కోసి కల్లంలో ఆరబెట్టి నెల రోజులవుతున్నా ధాన్యం తరలించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కామారెడ్డి జిల్లా రైతులు ఆందోళన నిర్వహించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సివిల్ సప్లై అధికారులు రైతుల వద్దకు వెళ్లగా ధాన్యాన్ని మీరు ఎలాగో కొనరు కనీసం ఇప్పుడు వేసే వర్షాకాలం పంటలు గంజాయి పండించడానికి అనుమతి ఇవ్వాలని రిక్వెస్ట్ చేయడంతో అధికారులు అవాక్కయ్యారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని అడ్లూరు రెండో వార్డు ఎస్సీ కాలనీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గురువారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రం లో 150 కి పైగా వరి ధాన్యం కుప్పలు ఉండగా ఇప్పటివరకు కేవలం 50 వరకు మాత్రమే కుప్పలు కాంటా కావడంతో మిగతా రైతులు నెలల తరబడి కొనుగోలు కేంద్రంలోనే వేచి ఉండటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా లారీలు సక్రమంగా కేంద్రానికి రావడం లేదని, వచ్చిన లారీలు రైస్ మిల్ కు వెళితే రైస్ మిల్లర్లు ఔటాన్ పేరిట లారీకి నాలుగు నుంచి పది క్వింటాళ్ల వరకు కట్ చేస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన నిర్వహించారు. విషయాన్ని తెలుసుకున్న సివిల్ సప్లై డిసీఎస్వో వెంకటేశ్వర్లు, డిఎం శ్రీకాంత్, డీసీవో రామ్మోహన్, మానిటరింగ్ అధికారి షేక్ చాంద్, సొసైటీ సెక్రటరీ సతీష్ రెడ్డిలు రైతుల వద్దకు చేరుకున్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా 38వ రోజు ఉచిత పెరుగన్నం పంపిణీ



మిర్యాలగూడ ప్రతినిధి//మే 21:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ నందు ప్రతిరోజు 3వేల మందికి బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత పెరుగన్నం పంపిణీ 38వ రోజు కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొని మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి. పెరుగన్నం పంపిణీ చేయడం జరిగింది..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే ప్రజలకు, రైతులకు, వ్యాపారులకు వేసవికాలం ఉపసమనం కోసం బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నాడు ప్రారంభమైన ఈ ఉచిత పెరుగన్నం పంపిణీ కార్యక్రమం జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వరకు కొనసాగుతుందని అన్నారు. ప్రతిరోజు దాదాపు 3వేల మందికి పైన ఈ పెరుగన్నం పంపిణీ చేస్తునట్టు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

తెలంగాణ పత్రిక/దమ్మపేట(మే 21)



మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ ఘనంగా నివాళులు అర్పించింది. మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, పుష్పాలతో నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అమలు చేసిన సంస్కరణలు అయితేనేం, విద్య, సాంకేతికత, గ్రామీణాభివృద్ధి, ఆర్థిక, పలు రంగాల్లో భారతదేశ ప్రగతికి కారణం అయ్యాయని పేర్కొన్నారు. ఐటీ రంగానికి, టెలీ కమ్యూనికేషన్ కు పునాది వేసి నాంది పలికిన నాయకుడు అని, దేశాన్ని 21 వ శతాబ్దంలోకి తీసుకెళ్ళిన దూరదృష్టి నాయకుడు అని, గ్రామ స్వరాజ్య సాధన లక్ష్యంగా స్థానిక సంస్థలను బలోపేతం చేసిన నేత అని, యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన నేత అని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన సంస్కరణలు మరువలేనివి అని కొనియాడారు. యువత శక్తిపై నమ్మకం ఉంచిన రాజీవ్ గాంధీ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అనేవారు అని చిరస్మరణీయుడు రాజీవ్ గాంధీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కక్కిరాల రమేష్, అత్తులూరి వెంకట రామారావు, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, పగడాల రాంబాబు, కృష్ణారావు, చీకటి శ్రీనివాసరావు, బొల్లికొండ నాగేశ్వరరావు, చక్రపు మల్లేశ్వరరావు, సీనియర్ నాయకులు పానుగంటి సుబ్బారావు, గట్ల వెంకటేశ్వరరావు, సేవాదళ్ సభ్యులు గట్ల సర్వేశ్వరరావు, శంకరవర అయ్యప్ప, ఉల్వల రాంబాబు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ శ్రేణులు వనమాల శ్రీనివాసరావు, వేముల శ్రీను, పెరుమాళ్ళ వెంకటేశ్వరరావు, గొర్రెపాటి బసవయ్య, అన్నవరపు నాగేంద్రరావు, కుప్పాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS

## దమ్మపేట ఎస్.ఐ రాజేష్ కుమార్ కి ఘన సన్మానం

తెలంగాణ పత్రిక/దమ్మపేట(మే 21)



దమ్మపేట నూతన ఎస్ఐగా బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టిన రాజేష్ కుమార్ ని గురువారం దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్య వైశ్య సంఘం నాయకులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించి, మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ రాజేష్ కుమార్ మాట్లాడుతూ అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ చేసిన నా అనుభవం, ప్రజలతో మమేకం ఉన్న కారణంతో నన్ను ఇక్కడకు స్టేషన్ హౌస్ అధికారిగా నియమించారని, దమ్మపేట మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణ కు, ఫిర్యాదుల పరిష్కారం కు, పార్టీలకు అతీతంగా అందరితో కలిసి అందుబాటులో ఉంటూ కృషి చేస్తానన్నారు. ఎస్.ఐ ని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్కిరాల రమేష్, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, పగడాల రాంబాబు, బొల్లికొండ నాగేశ్వరరావు, చీకటి శ్రీనివాసరావు, గట్ల వెంకటేశ్వరరావు, వేముల శ్రీను, వనమాల శ్రీనివాసరావు, అన్నవరపు నాగేంద్రరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, ఉయ్యాల లక్ష్మీనారాయణ, రూపా రాంబాబు, బత్తుల సాయి, పసుమర్తి కుసుమాంబ, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్తేశ్వరరావు, ఆర్య వైశ్య సంఘం సభ్యులు అత్తులూరి సతీష్, మాడా లక్ష్మీనారాయణ, పసుమర్తి సత్తిపండు, దారా వెంకటేశ్వరరావు, శ్రీను, యశోదకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శనీయం

వేములపల్లి ప్రతినిధి. మే 21 ( తెలంగాణ పత్రిక):-



భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలికట్టి మోహన్ రావు సర్పంచ్ ఎలికట్టి భరత్ లు అన్నారు. నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని లక్ష్మీదేవి గూడెంగ్రామంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలికట్టి మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలికట్టి భరత్ ముఖ్య అతిథిగా పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలికట్టి మోహన్ రావు సర్పంచ్ భరత్ మాట్లాడుతూ.. దేశానికి టెలికమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని పరిచయం చేసి, ఆధునిక భారత్‌కు పునాది వేసిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాగే ఓటు హక్కు వయోపరిమితిని 21 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలకు తగ్గించడం ద్వారా దేశంలో యువశక్తికి రాజకీయ ప్రాధాన్యతను పెంచిన మహానేత అని గుర్తుచేశారు. దేశ ప్రధానిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను పథకాలను అమలు పరిచిన ఘనత ఆయనకే దక్కుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించిన ఎలుగందుల సులోచన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 21, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కోదురూపాక గ్రామ 7వ వార్డు సభ్యురాలు ఎలుగందుల సులోచన ప్రజల పట్ల తన సేవాభావాన్ని చాటుకున్నారు. వేసవి తీవ్రత నేపథ్యంలో తాగునీటి సమస్యలు ఎదుర్కొంటున్న వార్డు ప్రజల కోసం తన సొంత ఖర్చులతో నీటి సరఫరా ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు.ఏడో వార్డులో నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు తక్షణ సహాయం అందించాలనే ఉద్దేశంతో సులోచన స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందజేశారు. ఆమె చేసిన సేవాప్రవర్తనపై వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.

## పిఎఫ్ ఖాతాదారులకు సూపర్ గుడ్‌న్యూస్ ఇక వాట్సాప్‌లోనూ పీఎఫ్ సేవలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి



ఎప్పటినుంచంటే? తన చందాదారులకు ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (EPFO) త్వరలోనే అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పబోతుంది. చందాదారులతో కమ్యూనికేషన్‌ను మరింత మెరుగుపరచడానికి, పీఎఫ్ సంబంధిత సేవలను సులభతరం చేసేందుకు వాట్సాప్ ద్వారా సేవలను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. త్వరలోనే ఈ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్టు EPFO తెలిపింది. తన చందాదారులకు ఈపీఎఫ్‌వో అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలోనే వాట్సాప్‌లో ఈపీఎఫ్‌వో సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్టు పేర్కొంది. సభ్యులతో సమాచార మార్పిడిని మెరుగుపరచడం, ప్రావిడెంట్ ఫండ్ సంబంధిత సేవలను సులభంగా పొందేలా చేయడం లక్ష్యంగా ఈ సేవలను ప్రవేశపెట్టడానికి సిద్ధమవు తోంది. ఈ సేవలు అందుబాటులోకి వస్తే ఈపీఎఫ్ఓ ఖాతాదారులు నేరుగా తమ పీఎఫ్ బ్యాలెన్స్ వాట్సాప్‌లోనే చెక్ చేసుకోవచ్చు. అలాగే టాస్ట్ ఐదు ట్రాన్సక్షన్స్, క్లెయిమ్ స్టేటస్‌ను ట్రాక్ చేయడం, ఖాతాలకు లింక్ అయిన పెండింగ్ పనులపై అప్‌డేట్‌లను పొందడం వంటి సేవలను వాట్సాప్‌లోనే పొందవచ్చు. ఇందుకోసం వాట్సాప్‌లో చాట్‌బాట్ అందుబాటులోకి ఉంటుంది. చాలా మంది స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు వాట్సాప్ గురించి ఇప్పటికే బాగా తెలుసు కాబట్టి, ఇది ఒక ప్రభావవంతమైన కమ్యూనికేషన్ ఛానెల్‌గా మారుతుందని ఈపీఎఫ్ఓ నమ్ముతోంది. పీఎఫ్ ఖాతాదారులకు ఈపీఎఫ్ఓ వెరిఫైడ్ వాట్సాప్ నంబర్‌కు జస్ట్ Hello అని మెసేజ్ చేయడం ద్వారా ఈ సేవలను ఉపయోగించుకోచ్చు. అంతేకాకుండా, సభ్యులు తమకు నచ్చిన భాషలో సంభాషించేలా ప్రాంతీయ, స్థానిక భాషలలో కూడా ఈ సేవలను అందించాలని సంస్థ యోచిస్తోంది. దీని కోసం ఆటోమేటెడ్ సిస్టమ్స్ 24 గంటలూ అందుబాటులో ఉంటాయి. దీనివల్ల సభ్యులు ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం తగ్గడమే కాకుండా, కాల్ సెంటర్లపై భారం కూడా తగ్గుతుంది.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

పాపన్నపేట,మే 21 :(తెలంగాణ పత్రిక)



కుటుంబ కలహాలు సంతాన లేమితో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చికోడ్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటింబికుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బోయిని పర్వయ్య, అనూషమ్మ లకు ఇరువురు కుమారులు కాగా పెద్ద కుమారుడు సంగమేశ్వర్, చిన్న కుమారుడు సాయిబాబా (32) లు కాగా ఇరువురి కుమారులకు వివాహాలు జరుపగా చిన్న కుమారుడు సాయిబాబా పని పాట చేయకుండా జులయిగా తిరిగుతూ సంసారం పట్టింపు లేకుండా తిరుగుతుండడం తో భార్య వాసవి తో తరచు గొడవలు చోటుచేసుకుంటుండమే కాక సంతానం లేక పోవడం మూలంగా గొడవలు జరుగు తుండేవి. బుధవారం భార్య భర్తల మధ్య గొడవ చేసుకోవడం తో మధ్యాహ్నం ఇంటిలోని గదిలోకి వెళ్ళి గడియ వేసుకోవడం తో అనుమానం వచ్చిన భార్య వాసవి, అత్త అను షమ్మ కు తెలుపడంతో ఇరువురు వెళ్ళి గడియ తీయాలని పిలిచినా పలుక కాపోవడంతో పెద్ద కుమారుడు సంగమేశ్వర్ సహాయం తో గడ్డపార తలుపులు సందు చేసుకొని చూడగా దూలనికి చీర తో ఉరి వేసుకొని ఉండడాన్ని గమనించి వెంటనే పాపన్న పేట పోలీసుల కు సమాచారం అదివ్వడం తో సమాచారం అందుకున్న పాపన్న పేట పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి పంచనామా నిర్వహించి. మృతుడి తల్లి అనూషమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యప్తు చేస్తున్నట్లు పాపన్న పేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కాగా మృతుడికి భార్య వాసవి, తల్లి అను షమ్మ ఉన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి





కోటగిరి తెలంగాణ పత్రిక మే 21.

కోటగిరి మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి మండల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి సందర్భంగా పలువురు మాట్లాడుతూ..... ఆయన ఆశయాలను ఈ దేశం కోసం చేసిన త్యాగాలను స్మరిస్తూ ఆయన చూపిన ప్రగతి పథంలో ముందుకు సాగాలని కొనియాడారు. దేశ సమగ్రత శాంతి ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన మహా నాయకుడు అని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ ఏఎంసి వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి సహకార సంఘ అధ్యక్షులు కూచి సిద్దు మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్ మాజీ ఎంపీటీసీలు కొట్టం మనోహర్ సలీం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అఫ్జల్ ఖాన్ ఆనంద్ గణేష్ శ్రీధర్ వహీద్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల్ టాపర్ వేదశ్రీకి సైకిల్ బహుకరణ

-కోనేరు చారిటబుల్ ట్రస్ట్ బృందం ఆధ్వర్యంలో...

పోతంగల్ తెలంగాణ పత్రిక మే 21.



పోతంగల్ మండల కేంద్రంలోని పదవ తరగతి ఫలితాల్ లో మండల టాపర్ గా నిలిచిన కుమ్మరి లాలయ్య కుమార్తె వేదశ్రీకి కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సైకిల్ బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ.... వేదశ్రీ ఉన్నతమైన విద్యను అభ్యసించి ప్రభుత్వ ఉద్యోగం సాధించి తల్లిదండ్రుల కోరికను నెరవేర్చాలని వారు కొనియాడారు. వేదశ్రీ అనే విద్యార్థికి మండలంలోని విద్యార్థిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన చదువులు అభ్యసించి పాఠశాల గురువులు నేర్పిన చదువులను విద్యాబుద్ధులను ఎల్లకాలం మరువకుండా పాఠశాల పేరు ప్రతిష్టలను కాపాడుతూ వారి తల్లిదండ్రుల కోరికలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మండ్లు కోనేరు ట్రస్ట్ బృందం ప్రకాష్ పటేల్ సున్నం సాయిలు బిజెపి కోటగిరి మండల అధ్యక్షులు వేముల నవీన్ రుద్రూర్ అధ్యక్షుడు ఆలపాటి హరికృష్ణ కల్లూరి హనుమాన్లు పబ్బ శేఖర్ గంగం కిరణ్ సేట్ గోవు రమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిలు ఉపాధ్యాయులు నాగనాథ్ సి.ఆర్. పి. హనుమంతరావు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురై బూడిదైనా వరి ధాన్యం, మొక్కజొన్న తీవ్రంగా నష్టపోయిన తాటి రుద్ర వర్మ అనే రైతు

కొత్తగూడ మండల ప్రతినిధి:- మే 21. (తెలంగాణ పత్రిక)



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలో విషాదం నెలకొంది. తాటివారి వేంపల్లి మెయిన్ రోడ్డుపై రైతు తాటి రుద్ర వర్మ ఆరబోసిన, వరి ధాన్యం అగ్నిప్రమాదానికి గురైంది. అడవిలో చెలరేగిన మంటలు రోడ్డుపైకి వ్యాపించడంతో మొక్క జొన్న లు కాలిబూడిదయ్యాయి. దీంతో తీవ్రంగా నష్టపోయిన తాటి రుద్ర వర్మ అనే రైతుకు సంబంధించిన, పొగబారిన వరి ధాన్యాన్ని, మొక్క జొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143